

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :184 | మంగళవారం అక్టోబర్ 27, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5

తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణంపై

మహారాష్ట్ర సీఎం సానుకూల స్పందన

- ముంబైలో మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ బృందం భేటీ
- తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తును 152 మీటర్లుగా నిర్ణయించాలన్న తెలంగాణ ప్రతిపాదనపై కీలక చర్చలు
- మహారాష్ట్రకు, తమ ప్రజలకు ప్రతికూల ప్రభావం లేకపోతే 148 మీటర్ల ఒప్పందాన్ని పున:పరిశీలించేందుకు సిద్ధమన్న ఫడ్నవీస్
- ఆదిలాబాద్ గిరిజనులు, ఆదివాసీల చిరకాల సాగు, తాగునీటి ఆకాంక్షలను వివరించిన సీఎం రేవంత్ రెడ్డి
- గ్రావిటీ ద్వారా నీటి తరలింపునకు 152 మీటర్ల ఎత్తు ఎందుకు అవసరమో వివరించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి


2లో..

ముంబైలోని సహ్యాద్రి స్టేట్ గెస్ట్ హౌస్‌లో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ బృందం సమావేశమైంది. ఈ భేటీలో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. రెండు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. తెలంగాణ--మహారాష్ట్ర సరిహద్దుల్లో ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణంపై కీలక చర్చలు జరిగాయి. బ్యారేజీ ఎత్తు పెంపు, నీటి లభ్యత, ముంపు ప్రభావం, ఇతర సాంకేతిక అంశాలపై చర్చించారు.

మోదీతో ఆ మాట చెప్పండి..

30 సెకన్లలో నిరసనలు ఆగిపోతాయి: రాహుల్ గాంధీ

‘ఓటు చోరీ’కి వ్యతిరేకంగా దిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నవంబరు 1న ‘ఇండియా’ కూటమి ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరసనను వాయిదా వేయాలని స్థానిక వ్యాపార వర్గాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. దీపావళి పండగ నేపథ్యంలో తమ వ్యాపారాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేస్తూ ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి లేఖ రాశాయి.


2లో..

కాలువ పక్కన మత్తులో యువకుడు..

తీగ లాగితే కదిలిన పాక్ డ్రగ్స్ డొంక

మత్తులో కాలువ దగ్గర పడిపోయిన యువకుడిని పట్టుకుంటే పాకిస్థాన్ అక్రమ డగ్స్ రవాణా డొంక కదిలింది. కోట్ల రూపాయల విలువైన మాదకద్రవ్యాల గుట్టు రట్టయ్యింది. అతడి నుంచి దాదాపు రెండు కిలోల డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జమ్మూకశ్మీర్‌లోని కోట్లి మిర్డియన్ గ్రామంలో అక్టోబర్ 20న ఓ కాలువ దగ్గర మత్తులో పడి ఉన్న యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిని స్థానికంగా నివసించే సన్నీగా గుర్తించారు. దీనిని మొదట సాధారణ కేసుగానే భావించారు.


2లో..

నేలకొండపల్లి బౌద్ధ స్తూపానికి పూర్వవైభవం

10రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ల ఫైనల్ బిల్లుల చెల్లింపు


2లో..

- పాలేరు నియోజవర్గ పర్యటనలో మంత్రి పొంగులేటి వెల్లడి

పాలేరు నియోజకవర్గ పరిధిలోని నేలకొండపల్లిలో ఉన్న 3వ శతాబ్దానికి చెందిన చారిత్రక బౌద్ధ స్తూపాన్ని, పరిసర ప్రాంతాలను అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

మిత్రధర్మంలో మినహాయింపులు లేవు:

కూటమి మిత్రధర్మంలో ఎలాంటి మినహాయింపులూ ఉండవు

- స్థానిక ఎన్నికల్లో కూటమి విజయం లక్ష్యం.
- ‘చెప్పాం--చేస్తున్నాం’ ప్రచారం ముమ్మరం.
- కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి.
- నామినేటెడ్ పదవులతో నేతలకు గుర్తింపు.



అమరావతి: కూటమి పార్టీల మధ్య మిత్రధర్మం విషయంలో ఎలాంటి మినహాయింపులూ ఉండవని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిచోటా కూటమి జెండా ఎగరాల్సిందేనని చెప్పారు. గొడ్డలి పార్టీ అధినేత తన స్వార్థం కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టడంతో పాటు కుటుంబ బంధాలనూ పట్టించుకోరని ధ్వజమెత్తారు. సోమవారం ఉదయం తెదేపా నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక ఎన్నికలు, కూటమితో సమన్వయంపై నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు.

2లో..

ప్రకాశం జిల్లాలో దారుణం..

ఆరేళ్ల బాలికపై హత్యాచారం


2లో..

అభివృద్ధిని చూసి ఓటు వేయండి


2లో..

నేను చావాలో.. బతకాలో ప్రభుత్వమే నిర్ణయించాలి:

ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి



జడ్చర్ల: మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం 30 వేల మందితో ఆమరణ నిరాహార దీక్షచేపడతానన్నారు. తన నియోజకవర్గంలో రోడ్లు వేసేందుకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఆర్టీసీ బస్సు బోల్తా.. తప్పిన పెను ప్రమాదం

మార్టూరు: చిలకలూరిపేట ఆర్టీసీ డిపోకు చెందిన ఓ బస్సు ప్రమాదానికి గురైంది. బాపట్ల జిల్లా పర్చూరు మండలం అన్నంబోట్ల వారిగూడెం గ్రామం వద్ద జాతీయ రహదారిపై బస్సు బోల్తా పడింది. ప్రమాద సమయంలో బస్సులో 17 మంది ప్రయాణికులు ఉండగా.. వారిలో నలుగురికి గాయాలైనట్లు సమాచారం. విషయం తెలుసుకున్న ఆర్టీసీ డిపో మేనేజర్ ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి తరలించారు. పెను ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.



ఇది కాలం తెచ్చిన కరవు కాదు..

కాంగ్రెస్ తెచ్చిన కరవు


2లో..

- కాంగ్రెస్ తెచ్చిన కరవు: హరీశ్‌రావు
- గ్రావిటీ నీళ్లపై ఉత్తమ్‌కు సవాల్.
- దేవాదుల, కల్వకుర్తి పంపులపై శ్వేతపత్రం డిమాండ్.
- మోటార్లు పూర్తిస్థాయిలో నడపడం లేదని విమర్శ.
- తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు డీపీఆర్ విడుదల చేయాలని డిమాండ్.
- మహారాష్ట్రతో చర్చల్లో జాప్యంపై రేవంత్‌పై విమర్శలు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం అక్టోబర్ 27, 2026

సంపాదకీయం

కొ.కు. 'దిబ్బదేశం'లోనే ఉన్నామా!

కొడవటిగంటి కుటుంబరావు (కొకు) రాసిన 'దిబ్బ కథలు' అన్నీ నడుస్తున్న పాలక రాజ్య వ్యవస్థ స్వభావంపై రాజకీయ వ్యంగ్యాస్త్రాలే. మన స్వాతంత్ర స్వభావం ఏమిటి? మనదేశంలో ఎంత ప్రజాస్వామ్యం ఉంది? మన రాజ్యాంగం మతశక్తులకు ఏ మేరకు తోడ్పడుతోంది? వెరసి మన లౌకిక, ప్రజాస్వామ్య స్వతంత్ర, రాజ్య వ్యవస్థకు ఉండిన కుహనా స్వభావ అంతఃస్సారం ఏమిటన్నది ఈ కథలు సున్నితంగా బట్టబయలు చేస్తాయి. మొత్తం 12 దిబ్బ కథలను కొకు 1950 నుండి 79 వరకు అంటే సుమారు 30 ఏళ్ళ కాలవ్యవధి మధ్య రాసారు. నాటికి తెలుగు సాహిత్యంలో ఇలాంటి ప్రక్రియలో రచన చేసినవారెవరూ లేరు.

కథను బట్టి 'దిబ్బ' సరిహద్దులు మారుతూ ఉంటాయి. అది ఒక్కొక్కసారి భారతదేశమయితే ఎక్కువసార్లు ఆంధ్రదేశమై ఉంటుంది. ప్రస్తుతం 'దిబ్బమతం' అనే కథకు పరిమితమై మాట్లాడుకుందాం! 74ఏళ్ళ క్రితం 1952లో రాసిన నాలుగు పేజీల ఈ కథ మతవాద రాజకీయ శక్తుల లౌకిక వ్యతిరేక ఆలోచనలను స్పష్టంగా బహిర్గత పరచటం ఆశ్చర్యం కలిగిస్తుంది.

దిబ్బ కథలన్నిటిలోనూ రచయిత పత్రికా విలేఖరి రూపంలో రకరకాల పాత్రలతో సంభాషించడం ద్వారా పాలక రాజ్య వ్యవస్థ స్వభావాన్నీ, ఆర్థిక –రాజకీయ, సామాజిక – సాంస్కృతిక ధోరణులను బట్టబయలు చేస్తారు. 'దిబ్బమతం' కథలో మన రచయితకు ఒక మత ప్రవీణుడు తటస్థపడతాడు. వారిరువురి నడుమ జరిగే సంభాషణగా కథ ఉంటుంది. రచయిత పాత్ర "కొత్త రాజ్యాంగంలో మతానికి ప్రాముఖ్యం పోయింది గదా" అనగానే మత ప్రవీణులు, "మతానికి ప్రాముఖ్యం హెచ్చింది" అంటాడు. అందుకు చాలా రుజువులు చూపిస్తాడు. "దిబ్బ రాజ్యాంగాన్ని ఈనాడు ఎవరూ మాట్లాడని దేవుడి భాషలోకి తర్జుమా చేశారు. దిబ్బ రాజకీయ తతంగాలన్నిటికీ దిబ్బ మత సంబంధమైన మంత్రాలు చదువుతారు. అధ్యక్షుడు దిబ్బ మత చిహ్నాలను ధరించి గాని పదవీ స్వీకారం చేయడు. ఎవరైనా పౌర ప్రముఖులు చస్తే దిబ్బ రేడియోలో దిబ్బ మత గ్రంథ పఠనం జరుగుతుంది. దీనికేమంటారు?" అని, ఇంకా కొనసాగిస్తూ, "దిబ్బ పరిపాలనలో మత ప్రసక్తి లేదనుకోకండి. అది మతవిరహితం ఎన్నటికీ కాదు. దిబ్బ శాసనాలలో దిబ్బ మతం ఉంది. దిబ్బ జాతీయ భాషలోనూ, జాతీయ పతాకాలలోనూ దిబ్బ మతం ఉంది," అంటాడు.

మన రచయిత చాలామంది మేధావుల్లాగానే, "ప్రజాస్వామికంలో మతాతీత లౌకిక రాజకీయాలకు తప్ప తావు లేదు. ఏ పాశ్చాత్య రాజ్యమైనా తీసుకోండి," అంటాడు. దానికి జవాబుగా ప్రవీణుడు, "దిబ్బ రాజ్యంలో మతం అనుక్షణం ఆచరణీయం. దీన్నుంచి పుట్టనివాళ్లు, చచ్చినవాళ్ళు, నిద్రితులు సయితం తప్పించుకోలేరు. ఆచరణలో అదే వ్యక్తమవుతున్నది," అంటాడు. అంతకుముందే అతను మన రచయితకు ఒక ప్రశ్న వేస్తాడు: "ఈ రాజ్యాంగం కింద అన్ని మతాలకు సమాన గౌరవం ఉండేటట్లా? దేనికి తగిన గౌరవం దానికి ఉండేటట్లా? చెప్పండి చూతాం?" అని. ఈ ప్రశ్నపై తాను ఎప్పుడూ ఆలోచించలేదంటాడు రచయిత.

ఆ పూటకు ఆఖరి ప్రశ్నగా, "పోనీ దిబ్బ రాజ్యాంగంలో సర్వమత సమానత్వమైనా ఉన్నదని ఒప్పుకుంటారా?" అని రచయిత అనగానే, "అది కల్లే. ఏ ఇతర మతం కూడా దిబ్బ మతంతో సమం కాలేదు. ఎట్లా అవుతుంది దిబ్బ మతం, దిబ్బ సంస్కృతి ఆద్యంతాలు లేనివి. ఎన్నో మతాలు ఈ మతంపై దాడి చేసి నిర్మూలనమైపోయాయి. దిబ్బ మతం ఎప్పటిలాగే నిలిచి ఉంది."

ఆనాటి సంభాషణ తర్వాత ప్రవీణుడి ఆహ్వానం మేరకు రచయిత ఆయన ఇంటికి వెళతాడు. అక్కడ రెండు రోజులూ మాంసాహారం వడ్డిస్తారు. "మీరు అగ్రవర్ణులని విన్నాను. శాకాహారులు కారా?" అనగానే, మన పూర్వ ఋషులు ఎవరూ శాకాహారులు కారనీ, మేకలు, ఆవు దూడలు, ఒక్కొక్కసారి మానవులను కూడా ఆహారంగా తీసుకున్నట్లు దిబ్బమత గ్రంథాలలో సాక్ష్యాలు ఉన్నాయనీ చెబుతూ, "మన యువకులు ఈ జైన ఆచారమైన శాకాహారాన్ని మాని, ఇతర మతాలకు చెందిన మ్లేచ్ఛులను అవసరమైతే నిర్మూలించగల శరీరదారఢ్యం కలిగి ఉండాలి" అని ప్రవీణులు చెప్తారు. "మీకు అన్యమత విద్వేషం ఉందని ఊహించలేదు" అని రచయిత అంటే, ప్రవీణుడి కళ్ళు ఎర్రబడి ద్రావకం లాంటి పానీయం తెప్పిస్తాడు. అది సేవిస్తూ, "మ్లేచ్ఛ మతాలను విధ్వంసం చేయటానికిగాను వాటిని ద్వేషించవలసిన అగత్యం లేదు. దిబ్బ మతానికి అటువంటి దుర్దశ లేదు" అంటాడు.

దిబ్బ మత ప్రవీణులతో సంభాషణ ద్వారా దిబ్బమత ప్రాశస్త్యాన్ని గురించి చాలా తెలుసుకున్నాను అంటాడు రచయిత. అప్పటికే రచయితకు దిబ్బమతం అనేక ఇతర మతాల ప్రభావానికి గురైందని తెలుసు. ప్రవీణులు చాలా భ్రమలపాలై మాట్లాడుతున్నట్లు అర్థం చేసుకుంటాడు. ఇంకొంత విశ్లేషించుకోగా ప్రవీణుని ప్రకారం ప్రాచీన గ్రంథాలలో ఉన్న దిబ్బమతమూ, ఇప్పుడు దిబ్బమతం కింద చలామణి అవుతున్నదీ ఒకటి కాదని కూడా తెలుసుకుంటాడు. రచయిత ప్రకటించిన ఈ ఒక్క అభిప్రాయాన్ని ప్రవీణులు కూడా అంగీకరిస్తారు.

తమ సంభాషణల నడుమ ప్రవీణులు ప్రాచీన కాలపు గ్రంథాల్లో నాలుగు రంగులు మాత్రమే ఉన్నాయని చెబుతాడు. ఐదవ రంగు లేనే లేదంటాడు. అంటే పంచమవర్ణం అన్నమాట! కానీ ప్రస్తుతం దిబ్బ రాజ్యంలో ఉన్న 26, 79, 38 కులాలను రద్దు చేయడం అంత తేలిక పని కాదనీ, రంగులు కులాలు ఒకటి కానే కాదనీ ప్రాచీన గ్రంథాలలో ఎక్కడా చెప్పబడని ఈ కులాలను ఉంచడమా మానిపించడమా అనేది ఇంకా తనకే తెలియదని ప్రవీణులు అంటాడు. పై అంకెల గురించి ప్రవీణులకు లేని స్పష్టత రచయిత కూడా మనకు ఇవ్వలేదు. కానీ ఆ అంకెలు అగ్రవర్ణ కులాలు, శూద్ర వర్ణ కులాలు, ఎస్సీ ఎస్టీ కుల తెగలూ అనుకోవచ్చు.

అయితే వీరిరువురి సంభాషణ ఒకే ఒక ప్రశ్నతో ముగుస్తుంది. ప్రాచీన మతోద్ధరణ జరగాలని ప్రవీణులు ప్రకటించిన తర్వాత రచయిత, "దిబ్బ మతం మనిషిని ఉద్ధరిస్తుందా? లేక మనిషే మతాన్ని ఉద్ధరిస్తాడా?" అని ప్రశ్నించడంతో అదే ఆఖరి మాటయి ఇక సంభాషణ కొనసాగలేక తెగిపోయింది. మన అనుభవంలో కూడా చూస్తాం-- సాధారణ మానవులు దేవుడిని నమ్ముకుంటారు. ఆయనే తమను ఈతి బాధల నుండి రక్షిస్తాడు అని ప్రార్థిస్తుంటారు. కానీ మతవాదులు తామే దేవుడిని రక్షిస్తున్నామని, మతాన్ని కాపాడుతున్నామని ఒక తరహా ఉన్మాదపూరిత ఆత్మవంచనలో ఉంటారు. అందుకే ఇక సంభాషణ కొనసాగలేకపోయింది.

కేవలం ఒక నాలుగు పేజీల కథలో మతవాదుల తత్వాన్ని మాత్రమే కాక వారి దీర్ఘకాలిక లక్ష్యాలను కూడా బట్టబయలు చేశారు కొడవటిగంటి. అదే సమయంలో భారత రాజ్యాంగం పట్ల మేధావులలో ఉన్న భ్రమలను కూడా పటాపంచలు చేశారు. ఆశ్చర్యం ఏమిటంటే ఈ రెండు ధోరణులు నేటికీ కొనసాగుతూనే ఉండటం.

ఎడిటర్ చైతన్య

ఎన్టీఆర్ వర్సిటీ నుంచి నోబెల్ బహుమతి గ్రహీతలు రావాలి: ఉపరాష్ట్రపతి

విజయవాడ: వైద్య విద్యారంగంలో మాజీ సీఎం ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయమని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రూబీ జూబ్లీ వేడుకలకు ఉప రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వైద్య విశ్వవిద్యాలయ స్థాపనలో ఎన్టీఆర్ దూరదృష్టి కీలకమని కొనియాడారు. వైద్యవిద్యారంగంలో ఆయన చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు. దేశంలోనే తొలి వైద్య వర్సిటీగా దీనికి గుర్తింపు ఉందని చెప్పారు. "వికసిత్ భారత్-2047 లక్ష్యానికి అనుగుణంగా వైద్య విద్య విస్తరణ జరుగుతోంది. ఉన్నత విద్యను అందించడమే వికసిత్ భారత్ లక్ష్యం. ప్రధాని మోదీ నాయకత్వంలో వైద్యవిద్యారంగం గణనీయంగా విస్తరించింది. గత 12 ఏళ్లలో దేశవ్యాప్తంగా వైద్య కళాశాలలతో పాటు ఎంబీబీఎస్, పీజీ మెడికల్ సీట్ల సంఖ్య పెరిగింది. 21 వేలు ఉన్న ఎంబీబీఎస్ సీట్లు.. ప్రస్తుతం 1.20లక్షలకు పెరిగాయి. వైద్యవిద్యతో పాటు అధునాతన పరిశోధనలపై దృష్టి సారించాలి. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు పరిష్కారాలు కనుగొనాలి. ఎన్టీఆర్ వర్సిటీ నుంచి నోబెల్ బహుమతి గ్రహీతలు రావాలి. పరిశోధనల్లో విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించాలి. వైద్యరంగంలో ఏఐ, డిజిటల్ హెల్త్‌కు ప్రాధాన్యం పెరుగుతోంది. వైద్యవృత్తిలో రోగులపై మానవత్వం, ఆప్యాయత చాలా ముఖ్యం. డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు వైద్యులు, యువత చొరవ తీసుకోవాలి. వాటి దుష్ప్రభావాలపై సమాజంలో విస్తృతంగా అవగాహన కల్పించాలి. విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు కమ్యూనికేషన్, టీమ్ వర్క్ అవసరం. ఈ వర్సిటీకి పూర్వవిద్యార్థుల సేవలు ప్రశంసనీయం. ఏపీలో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ బలోపేతానికి ఎన్టీఆర్ వర్సిటీ కృషి చేయాలి" అని ఉప రాష్ట్రపతి ఆకాంక్షించారు.

తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణంపై మహారాష్ట్ర సీఎం సానుకూల స్పందన

మొదటిపేజీ తరువాయి

సమావేశం ప్రారంభంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజెంటేషన్ ఇచ్చారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ప్రాధాన్యాన్ని వివరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చరిత్ర, సంస్కృతి, గిరిజనుల జీవన పరిస్థితులు, ఆర్థిక వెనుకబాటుతనాన్ని మహారాష్ట్ర బృందం దృష్టికి తీసుకెళ్లారు. సుసంపన్నమైన చరిత్ర, సాంస్కృతిక వారసత్వం ఉన్నప్పటికీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిలో వెనుకబడిపోయిందని తెలిపారు. గిరిజనులు, ఆదివాసీలకు అభివృద్ధి ఫలాలు అందలేదన్నారు. ఆర్థిక అవకాశాలు లేకపోవడం, వెనుకబాటుతనం కారణంగా గతంలో నక్సలిజం వంటి సమస్యలు తలెత్తిన పరిస్థితులను వివరించారు.

ఆ ప్రాంతానికి సాగునీరు అందించేందుకు 1975 అక్టోబర్ 6న అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు, ఎస్బి చవాన్ మధ్య కుదిరిన ఒప్పందం నుంచి.. వివిధ దశల్లో ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. ఐదు దశాబ్దాలుగా అనేక ప్రతిపాదనలు, చర్చలు జరిగాయని గుర్తుచేశారు. అయినప్పటికీ ఆశించిన పురోగతి సాధించలేకపోయామన్నారు.

2016లో తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తును 148 మీటర్లుగా నిర్ణయిస్తూ ఒప్పందం కుదిరిందని గుర్తుచేశారు. అయితే, ఈ ఎత్తుతో బ్యారేజీ నిర్మిస్తే తెలంగాణ ప్రాంత తాగు, సాగునీటి అవసరాలు పూర్తిస్థాయిలో తీరవని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ప్రస్తుత విద్యుత్ అవసరాలు, ఇంధన వ్యయం, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పులను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ప్రాజెక్టు నిర్వహణ వ్యయం కూడా ముఖ్యమైన అంశమన్నారు. అందుకే గ్రావిటీ ద్వారా నీటిని తరలించే అవకాశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరాన్ని తెలియజేశారు.

ఈ పరిస్థితుల్లో తుమ్మిడిహెట్టి బ్యారేజీని 152 మీటర్ల ఎత్తుతో నిర్మించడమే అత్యంత ప్రయోజనకరమైన ప్రత్యామ్నాయమని వివరించారు. సాంకేతిక, నిర్వహణ, ఆర్థిక అంశాల పరంగా ఈ ప్రతిపాదనకు ఉన్న ప్రాధాన్యాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. బ్యారేజీ నిర్మాణంతో మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే వ్యవసాయ భూములకు పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మహారాష్ట్రలో అమల్లో ఉన్న భూసేకరణ నిబంధనలు, ఆ రాష్ట్ర పరిహార విధానం ప్రకారం రైతులకు పరిహారం చెల్లిస్తామని తెలిపారు.

అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ--మహారాష్ట్ర మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక సంబంధాలను గుర్తుచేశారు. పూర్వ హైదరాబాద్ సంస్థానంతో రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలకు ఉన్న చారిత్రక అనుబంధాన్ని ప్రస్తావించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రధానంగా వెనుకబడిన అటవీ ప్రాంతమని తెలిపారు. అక్కడి గిరిజనులు, ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను మహారాష్ట్ర సీఎం దృష్టికి తీసుకెళ్లారు. కొమురం భీమ్ సాగించిన జల్, జంగిల్, జమీన్ పోరాటాన్ని గుర్తుచేశారు. ఆ పోరాట కాలం నుంచి ఆదిలాబాద్ ప్రాంత ప్రజలు సాగు, తాగునీటి సదుపాయాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. దశాబ్దాలుగా వారి ఆకాంక్షలు నెరవేరలేదని వివరించారు. ఆదిలాబాద్ గిరిజనులు, ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపాల్సిన అవసరం ఉందన్నారు. వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు రెండు రాష్ట్రాలు కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని కోరారు. దేశ రక్షణ, జాతీయ వ్యూహాత్మక ప్రయోజనాల పరంగా ఆదిలాబాద్ ప్రాంతానికి ఉన్న ప్రాధాన్యాన్ని సీఎం ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆదిలాబాద్‌లో ప్రతిపాదిత రక్షణ, పౌర విమానాశ్రయ సదుపాయం అందుబాటులోకి వస్తే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ఊతమిస్తుందని తెలిపారు. మహారాష్ట్రలోని సరిహద్దు ప్రాంతాలకూ ప్రయోజనం కలుగుతుందని వివరించారు. విమానాశ్రయంతో రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో రవాణా సదుపాయాలతో పాటు ఆర్థిక కార్యకలాపాలు, అభివృద్ధి అవకాశాలు మెరుగుపడుతాయన్నారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ కేవలం సాగునీటి ప్రాజెక్టు మాత్రమే కాదన్నారు. రెండు రాష్ట్రాలను భౌతికంగా అనుసంధానించే వారధిగా కూడా నిలుస్తుందన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, గిరిజనుల సంక్షేమానికి రెండు రాష్ట్రాల సహకారం అవసరమన్నారు. పరస్పర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి సహకరించాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. తెలంగాణ ప్రతిపాదనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర

మోదీతో ఆ మాట చెప్పండి.. 30 సెకన్లలో నిరసనలు ఆగిపోతాయి: రాహుల్ గాంధీ

మొదటిపేజీ తరువాయి

ఈ వ్యవహారంపై ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు.

"దిల్లీలోని ప్రతి వ్యాపారి మాటను వింటున్నాం. వారి సమస్యలను అర్థం చేసుకుంటున్నాం. అయితే.. మెట్రోలను ప్రభుత్వమే నిలిపివేసింది. రోడ్లనూ మూసివేసింది. దేశ రాజధానిని లాక్‌డౌన్‌లో ఉంచింది. ఓట్లనే చోరీ చేస్తే.. ఇక మీ దుకాణాలు, సేవింగ్స్, పిల్లల భవిష్యత్తు.. ఏదీ సురక్షితం కాదు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని ప్రధాని నరేంద్ర మోదీతో చెప్పండి. అప్పుడు 30 సెకన్లలోనే ఈ నిరసనలన్నీ ఆగిపోతాయి" అని వ్యాపారులను ఉద్దేశించి రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

రాహుల్ గాంధీ కాన్వాయ్‌కి ప్రమాదం

దీపావళి పండగ సీజన్‌లో దిల్లీలో పెద్దఎత్తున వ్యాపార కార్యకలాపాలు జరుగుతాయని 'ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ' (జుఁ×) పేర్కొంది. అయితే, నవంబరు 1న చేపట్టే నిరసన కారణంగా రామ్‌లీలా మైదానం పరిసరాల్లో దాదాపు రూ.10 వేల కోట్ల వ్యాపారంపై ప్రభావం పడొచ్చని అంచనా వేసింది. ఈ నేపథ్యంలో నవంబరు 10 తర్వాత నిరసనను నిర్వహించాలని కోరుతూ రాహుల్ గాంధీకి లేఖ రాసింది.

మిత్రధర్మంలో మినహాయింపులు లేవు:

మొదటిపేజీ తరువాయి

2024 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ.. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో ముందుకెళ్తున్నామని, ఆ ఫలితాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నేతలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. 'చెప్పాం-చేస్తున్నాం' ప్రచారాన్ని మరింత ముమ్మరం చేయాలని ఆదేశించారు. 2019 ఎన్నికల్లో 151 సీట్లతో అధికారంలోకి వచ్చి అరాచకాలకు పాల్పడిన వైకాపాకు.. 2024లో ప్రజలు 11 సీట్లే ఇచ్చి తిరుగుబాటు చేశారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దఎత్తున సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతోపాటు ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభతరం చేశామన్నారు.

రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికి, ప్రతి వర్గానికి ప్రయోజనం చేకూర్చేలా రికార్డు స్థాయిలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ఈ విషయాలను ప్రజలకు వివరించాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. కూటమి పార్టీల కార్యకర్తలు మిత్ర ధర్మాన్ని పాటిస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలవాలని, క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పొత్తులు, రిజర్వేషన్లు, సామాజిక సమీకరణాల కారణంగా పోటీ చేసే అవకాశం దక్కని వారికి నామినేటెడ్ పదవుల ద్వారా గుర్తింపుఇస్తామని భరోసా ఇచ్చారు. ప్రతి ఓటరూ పోలింగ్ బూత్‌కు వచ్చి ఓటు వేసేలా చూడాలని, 2024 ఎన్నికల కంటే ప్రతి బూత్‌లోనూ అధిక ఓట్లు సాధించాలని చంద్రబాబు సూచించారు.ం

ప్రకాశం జిల్లాలో దారుణం.. ఆరేళ్ల బాలికపై హత్యాచారం

మొదటిపేజీ తరువాయి

నాగులుప్పలపాడు: ప్రకాశం జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. నాగులుప్పలపాడు మండలంలో ఆరేళ్ల బాలికపై ఓ వ్యక్తి అత్యాచారం చేసి ఆపై హతమార్చాడు. ఆదివారం ఈ ఘటన జరిగింది. బాలికను అమ్మమ్మ వద్ద ఉంచి తల్లిదండ్రులు హైదరాబాద్‌లో బేల్దారి పనులకు వెళ్లారు. ఆదివారం అర్ధరాత్రి ఇంటి వద్ద ఆరుబయట నిద్రిస్తున్న బాలికను అదే కాలనీకి చెందిన ఆనంద్ అక్కడి నుంచి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. అనంతరం హతమార్చి ఇంటి వద్ద ఉన్న కుర్చీలో కూర్చోబెట్టి పరారయ్యాడు. నిందితుడిని స్థానికులు పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. బాలిక మృతదేహాన్ని రిమ్స్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కుటుంబసభ్యుల ఆందోళన

మరోవైపు తమకు న్యాయం చేయాలంటూ చిన్నారి కుటుంబసభ్యులు, స్థానికులు 216 నంబర్ జాతీయ రహదారిపై ఆందోళనకు దిగారు. నిందితుడిని తమకు అప్పగించాలని, మరో బిడ్డకు ఇలా జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ తీవ్ర దిగ్భ్రాంతి

ఈ ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డా.రాయపాటి శైలజ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి నిందితుడిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాని న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చిన్నారి కుటుంబాన్ని పరామర్శించేందుకు నాగులుప్పలపాడుకు ఆమె బయల్దేరారు.

కాంగ్రెస్ తెచ్చిన కరవు: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్ విసిరారు. తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లికి గ్రావిటీతో నీళ్లు తెస్తామంటున్నారనీ, అదే నిరూపిస్తే.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని అన్నారు. ఎల్లంపల్లికి గ్రావిటీతో నీళ్లు తేవడం కుదరదని తేలితే ఉత్తమ్ రాజీనామా చేస్తారా? అని సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందం.. మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్‌ను కలిసిన నేపథ్యంలో.. హరీశ్‌రావు సోమవారం విలేకరులతో మాట్లాడారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు డీపీఆర్‌ను బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

"తెలంగాణ కంటే ఏపీలో వర్షపాత లోటు ఎక్కువ. అలాంటిది.. ఇక్కడ క్రాప్ హాలీడే ఎందుకు ఉంది? ఏపీలో ఎందుకు లేదు? దేవాదుల వద్ద పంపులు నడిపి ఉంటే వరంగల్ జిల్లాకు కరవు ఉండేది కాదు. శ్రీశైలంలో నీళ్లు ఉన్నా ఎందుకు ఎత్తిపోయలేదు. కల్వకుర్తిలో ఐదు మోటార్లున్నా రెండు మోటార్లే నడుపుతున్నారు. అది కూడా రెండు గంటలే నడుపుతున్నారు. శ్రీశైలం నుంచి ఏపీ తీసుకెళ్తున్నదెంత?

నేలకొండపల్లి బౌద్ధ స్తూపానికి పూర్వవైభవం

మొదటిపేజీ తరువాయి

సోమవారం నేలకొండపల్లిలో పర్యాటక సదుపాయాల కల్పన, బౌద్ధ స్థల సంరక్షణ, పునరుద్ధరణ పనులకు మంత్రి శంకుస్థాపన వేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 3 వ శతాబ్దానికి చెందిన బౌద్ధ స్తూపాన్ని సుమారు 50-55 సంవత్సరాల క్రితం నేలకొండపల్లి గ్రామంలో గుర్తించారని, దేశంలోనే అత్యంత పెద్ద బౌద్ధ స్తూపాల్లో ఒకటిగా నిలిచిందని తెలిపారు. గత ప్రభుత్వాలు ఈ ప్రాంత అభివృద్ధిని ప్రారంభించినప్పటికీ పనులు పూర్తి చేయలేకపోయాయని అన్నారు. స్తూపం చుట్టూ ఉన్న ఒకటిన్నర కిలోమీటరు పరిధిలో పురావస్తు శాఖ అధికారులు గతంలో జరిపిన తవ్వకాల్లో ఎన్నో పురాతన వస్తువులు లభ్యమయ్యాయని, వాటిని భద్రపరిచేందుకు స్థానికంగా వసతులు లేకపోవడంతో హైదరాబాద్ మ్యూజియంలో ఉంచారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు ప్రపంచవ్యాప్తంగా వచ్చిన బౌద్ధ మతస్థులు, స్థానికుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకుని, రాబోయే రోజుల్లో బౌద్ధ కట్టడాలపై అవగాహన ఉన్న ప్రముఖ నిపుణులను, అధికారులను ఇక్కడికి ఆహ్వానించి విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తామని అన్నారు.తన పాలేరు నియోజకవర్గంలో మంత్రి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడమేగాక వివిధ ప్రగతి పనులకు శంకుస్థాపనలు చేశారు.

10రోజుల్లో ఫైనల్ బిల్లుల చెల్లింపులి

రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఫైనల్ బిల్లులన్నింటినీ రాబోయే 10 రోజుల్లోగా లబ్ధిదారుల ఖాతాల్లో ఎలాంటి లంచాలకు తావు లేకుండా జమ చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని మంత్రి పొంగులేటి ప్రకటించారు. నేలకొండపల్లి రైతు వేదికలో నేలకొండపల్లి మండల లబ్ధిదారులకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేలకొండపల్లి మండలంలో మొదటి విడత కింద మంజూరైన 648 ఇళ్లలో సుమారు 620 ఇళ్లు పూర్తయ్యాయని, వివిధ కారణాల వల్ల మిగిలిన ఇళ్లను కూడా త్వరలోనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎల్నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనడం, కరెంటు, నీటి సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో రైతన్నలు నష్టపోకూడదనే ఉద్దేశంతో రెండో పంట వేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నట్లు మంత్రి అన్నారు. అంతకుముందు మంత్రి నేలకొండపల్లి మండలం అనాసాగరం నుండి పమ్మి వరకు 2.5 కిలోమీటర్ల మేర 2.80 కోట్ల అంచనా వ్యయంతో బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు.పాలేరు నియోజకవర్గంలోని అభివృద్ధి పనులపై అన్ని ఇంజనీరింగ్ శాఖల అధికారులతో మంత్రిగారు సమీక్షా సమావేశం నిర్వహించారు. కుసుమంచి మండలం, గోరిల్లపాడు తండా గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని మంత్రి పొంగులేటి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో కలెక్టర్ దివాకర టిఎస్ , హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల ఎంపీడీవో ఎర్రయ్య, తహశీల్దార్ రాంప్రసాద్, స్థానిక సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి తన పర్యటనలో భాగంగా ఏదులాపురం మున్సిపాలిటీలోని నాయుడుపేట జంక్షన్, టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఖమ్మం-వరంగల్-నల్గొండ గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశానికి హాజరయ్యారు.

కాలువ పక్కన మత్తులో యువకుడు.. తీగ లాగితే కదిలిన పాక్ డ్రగ్స్ డొంక

మొదటిపేజీ తరువాయి

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం అక్టోబర్ 27, 2026

డైవర్షన్ పాలిటిక్స్ చేయడం కాంగ్రెస్ కు అలవాటుగా మారింది

తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ ఎల్ పి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు మీడియా సమావేశం

హైదరాబాద్ అక్టోబర్ 26 జన తెలంగాణ

డైవర్షన్ పాలిటిక్స్ చేయడం కాంగ్రెస్ కు అలవాటుగా మారిందనీ మండిపడ్డారు
పట్టిసీమ మోటార్ల ద్వారా చంద్రబాబు నీళ్లు ఎత్తితే, దేవాదుల నుంచి ఎందుకు నీళ్లు ఎత్తలేదు.
చిత్తశుద్ధి ఉంటే దేవాదుల నుంచి ఎన్ని రోజులు, ఎన్ని గంటలు నడిచాయి వైట్ పేపర్ విడుదల చేయండి.
చిత్తుశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని
కట్టిన ఇల్లు పెట్టిన పొయ్యిగా మేం రాష్ట్రాన్ని అప్పజెబితే నీళ్లు కూడా ఎత్తడం లేదు.
వరంగల్ జిల్లా ప్రజలకు కరువు రుద్దింది చేతగాని కాంగ్రెస్
దేవాదుల నడిపి ఉంటే, కరీంనగర్ కొంత భాగం, వరంగల్ జిల్లా సస్యశ్యామలం అయ్యేది.
కల్వకుర్తిలో ఎన్నిరోజులు నడిపారు.
ఈరోజుకు కూడా 5 మోటార్లలో రెండు మాత్రమే నడుస్తున్నాయి
12 గంటలు ఆన్, 12 గంటలు ఆప్ చేస్తున్నారు.
కరువు కరువు అని భయపెడుతున్నారు. ఎందుకు శ్రీశైలంలో నీళ్లు ఉండి ఎత్తడం లేదనీ మండిపడ్డారు
మీ చేతగాని తనంలో నీళ్లన్నీ కిందకు పోతున్నాయి.
ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువా కాంగ్రెస్ తెచ్చిన కరువా రాష్ట్ర ప్రజలకు స్పష్టం అవుతున్నది.
నీళ్లు ఎప్పుడు వచ్చినయి, ఎన్ని మోటార్లు నడిపనవు, ఎన్ని నీళ్లు లిఫ్టు చేసినం అని బయట పెట్టు
ఆధారాలతో చెబుతున్నాం. ఈ ప్రభుత్వ వైఫల్యం వల్ల వచ్చిన కరువు ఇది.
పక్క రాష్ట్రంలో ఎందుకు క్రాప్ హాలిడే లేదు, తెలంగాణలో ఎందుకు క్రాప్ హాలిడే ఉంది.
కల్వకుర్తి, దేవాదుల ఎన్ని గంటలు, ఎన్ని మోటార్లు నడిపారో వైట్ పేపర్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అని అన్నారు
కన్నెపల్లి మోటార్లు ఒత్తి, నీళ్లు ఎత్తాలని రిటైర్డ్ ఇంజినీర్లు అంటే బెల్ట్ ట్రీట్మెంట్ ఇస్తామని బెదిరించారు.
జైల్లో పెట్టాలి అంటవు. కట్క ఒత్తితే బారాణ తెలంగాణకు నీళ్ల కరువే లేదనీ
ఎత్తగలిగే అవకాశం ఉన్నా, రాజకీయ కారణంతో నీళ్లు లిఫ్ట్ చేయలేదు, లేని కరువు తెచ్చినవు.
కేసీఆర్ గారికి పేరు వస్తుందని తెలంగాణను ఆగం చేసినవనీ
2014లో అధికారంలోకి వస్తే, మేం 42 రోజుల్లో మహారాష్ట్రకు పోయినం.
కేసీఆర్ గారి ఆదేశాలతో జులై 23 2014 నాడు మహారాష్ట్రకు పోయినం.
ఆనాటి కాంగ్రెస్ మంత్రి హసన్ ముష్రఫ్ గారిని కలిసినం.
152 మీటర్లకు తమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు ఒప్పుకోవాలని కోరినం. అని తెలిపారు
16.08.2014 నాడు, 23,12,2014, 04,02,2015 నాడు మహారాష్ట్రతో చర్చలు జరిపినం.
17,02,2015 నాడు కేసీఆర్ గారి బర్ద్ డే రోజు కూడా మహారాష్ట్ర వెళ్లి చర్చు జరిపిండనీ
మీరు మాత్రం 1054 రోజుల తర్వాత మొదటి మీటింగ్ వెళ్లారు.
మేం మొదటి ఆరు నెలల్లో ఆరడజను మీటింగ్స్ జరిపినం.
మీరు చర్చలు జరపడానికే 1054 రోజులు పట్టింది.
మీకున్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అని పేర్కొన్నారు
నాడు ఏడేళ్లు, నేడు మూడేళ్లు నిర్లక్ష్యం వహించి మీరు 2007లో ప్రారంభమైన ప్రాజెక్టు 2014కు దాకా ఏం చేసారు
మూడు చోట్ల కాంగ్రెస్ అధికారంలో ఉన్నా 152 మీటర్లకు ఒప్పించలేదు.
నాడు ఏడు ఏళ్లు, నేడు మూడేళ్లు ఆలస్యం చేసారు. కాలయాపన చేసారు.
తల దగ్గర కాకుండా తోక దగ్గర పనులు చేసి మొబిలైజ్ అడ్వాన్సుల పేరిట బిల్లులు లేపారు
అడ్డగోలుగా అంచనాలు పెంచి ప్రాజెక్టును ఆగం చేసారని
బిఆర్ఎస్ ఆనాడు చిత్తశుద్ధితో పని చేసింది.
16.08.2014 జరిగిన మీటింగ్ లో 160 టీఎంసీలు కావాలంటే 152 మీటర్లకు ఒప్పుకోవాలని ఆర్ విద్యాసాగర్ రావు గారు, మురళీధర్, రామకృష్ణ ఇతర ఇంజినీర్లు వెళ్లి అడిగారు.
ఎంత అంటే అంత భూమి, డబ్బులు ఇస్తామని



చెప్పారనీ వివరించారు
ఆనాడు నేను, జోగు రామన్న ఇతర మంత్రులం కలిసి వెళ్లి అడిగినం.
కేసీఆర్ తన పుట్టిన రోజున మహారాష్ట్ర వెళ్లి 152 మీటర్లకు ఒప్పుకోవాలని అడిగారు
మొదటి మీటింగ్ లో ఏమన్నారంటే.. ఇండిపెండెంట్ సంస్థతో సర్వే చేయిస్తాం అన్నరన్నారు
అన్ని రోపోర్టులు ఇచ్చినం, 152 మీటర్లకు ఒప్పుకోవాలని అడిగినం. 04.02.2015 నాడు ఈ విషయం స్పష్టంగా ఉంది
కమిటీ అనేది మొదటి నుంచి ఉంది. జనవరి 21, 2013 నాడు జరిగిన కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్ మినట్స్ లో ఏముందంటే..ఎత్తు తగ్గించడానికి ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకున్నది అని స్పష్టంగా ఉందనీ గుర్తు చేశారు
మేము వెళ్లి అన్ని ప్రయత్నాలు చేసినం అంటున్నరు.
మేము అప్పటికే అన్ని ప్రయత్నాలు చేసినం. కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే అడిగినం, బిజేపీ ప్రభుత్వం ఉంటే వెళ్లి అడిగినం
ఆరోజు బిజేపీ ప్రభుత్వం ఎంత చెప్పినా ఒప్పుకోలేదు.
గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ గారి సహకారం తీసుకొని కూడా ప్రయత్నం చేసినం అని
ఇప్పుడు మీరు 152 మీటర్ల కోసం ప్రయత్నం చేస్తున్నరు, దానికి ఒప్పుకుంటే మంచిదే.
ముఖ్యమైన పాయింట్ ఏమిటంటే.. తమ్మిడిహట్టి దగ్గరకు మనకు కావాల్సిన నీళ్లు లేవు అని సిడబ్లుసి మూడు సార్లు చెప్పింది. ప్రత్యామ్నాయం చూసుకోవాలని సూచించింది.
18.02.2015 నాటి లేఖలో 160 టీఎంసీల నీళ్లు అందుబాటులో లేవు అని సిడబ్లుసి తెలంగాణకు స్పష్టం చేసిందన్నారు
04.03.2015 నాటి లేఖలో ఉన్న 165 టీఎంసీలలో ఎగువ రాష్ట్రాలకు 63 టీఎంసీ ఉంది. ఇందులో 60 మీరు తీసుకుంటే ఉండేది 102. ఇందులో డైవర్టబుల్ ఎంత? అని రాసారు. మొత్తంగా ఎత్తగలిగేదో ఎంతో, ప్రత్యామ్నాయం చూసుకో అని రాసింది.
13.03.2015 ఉమా భారతి గారు తెలంగాణకు రాసిన లేఖలో.. 160 టీఎంసీల నీళ్లు అందుబాటులో లేవు ప్రత్యామ్నాయం చూసుకోమని రాసారనీ
రాష్ట్రానికి అవసరమైన నీళ్లు లేవు అని మూడు లేఖలు ఉన్నాయి.
240 టీఎంసీలు మేడిగడ్డ నుంచి వాడుకోవడానికి అన్ని రకాల అనుమతులు ఉన్నయి.
మూడు ఉత్తరాల్లో కనీసం 160 కాదు కదా, 102 కూడా లేదు అన్నరు.
అసలు ఇందులో నీళ్లు ఎంత లిఫ్టు చేస్తరు?
హైదరాబాద్, ఇతర జిల్లాల మంచి నీళ్లకే 50 టీఎంసీలు కావాలె. మరి సాగు నీళ్ల పరిస్థితి?
ఏదేమైనా కాళేశ్వరం తెలంగాణకు వరం, వరప్రదాయినీ రాజకీయాల కోసం మూడేళ్ల నుంచి మేడిగడ్డకు మరమ్మతు చేయడం లేదు
నీళ్లు ఎత్తడం రాష్ట్రం నిర్ణయమే అని ఎన్డీఎస్ఏ చెంప చెల్లుమనేలా చెప్పింది.
అన్నారం, సుందిళ్ల బేషుగ్గా ఉన్నాయని సిడబ్లుపిఆర్ఎస్ రిపోర్టు చెప్పింది.
అయినా కేసీఆర్ గారికి ఎక్కడ పేరు వస్తుందో అని ప్రాజెక్టును పడావు పెట్టారు.
మూడేళ్లుగా మరమ్మతు చేయకుండా కాలయాపన చేసారనీ ఆరోపించారు
తమ్మిడిహట్టి మీరు తెచ్చినా మాకు అభ్యంతరం లేదు
కేసీఆర్ గారు అన్ని ఆలోచించి, 240 ఇక్కడ ఎత్తుకుంటం, ఉమ్మడి ఆదిలాబాద్ కోసం చెన్నూరు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా లక్ష ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలని నిర్ణయించినం.
వార్దా 20 టీఎంసీలతో డీపీఆర్ తయారు చేసినం కేంద్రానికి పంపినం.
కాంగ్రెస్ అధికారంలోకి రాగానే డిపిఆర్ వాపస్ వచ్చిందనీ తెలిపారు
అవి ముందుకు తీసుకుపోకుండా రాజకీయాల కోసం ఇలాంటివి చేస్తున్నారు.
బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయాలు ముఖ్యం కాదు రాష్ట్ర ప్రయజనాలు ముఖ్యం
మూడేళ్లు కాలయపాన చేసారు. ఆ కమిటీ ఎప్పుడు తేల్చాలి, ఎప్పుడు ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ కావలి. ఎప్పుడు అవుతుందనీ
కాళేశ్వరమే తెలంగాణకు వరం.
మీరు చెబుతున్నది ఏంటి 25వేల కోట్లు ఖర్చు చేసి తమ్మిడిహట్టి నుంచి నీళ్లు తెచ్చి సుందిళ్లల పోస్తరట.
ఎక్కడ ఆయకట్టు లేదు. వచ్చే నీళ్లు 240 టీఎంసీలు వస్తయా కాలేశ్వరం లాగా.
మొత్తం పని అయ్యే వరకు అంచనాలు 30వేలు, 40వేలు అవుతుంది కావొచ్చు.
రాజకీయ కుట్ర కాదా ఇదంతా?
తమ్మిడిహట్టి కడితే మాకు అభ్యంతరం లేదు, అయితుందో కాదో కాలం తేల్చుతుందన్నారు
కానీ వెంటనే మేడిగడ్డ మరమ్మతు చేయండి. కన్నెపల్లి కట్క ఒత్తండి.
గ్రావిటీ ద్వారా ఎట్ల తెస్తవు ఉత్తం గారు.. నొక్కి చెప్పాం అని ప్రెస్ నోట్ ఇచ్చారు, నేను నొక్కి అడుగుతున్నా.
నేను రాజీనామా చేస్తా, ఉత్తం నువ్వు చేస్తవా రాజీనామా?
గ్రావిటీ ద్వారా తమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీళ్లు తెస్తవా? ఎవరి చెవిలో పువ్వులు పెడుతున్నరు
ప్రజలు అమాయకులా? ముఖ్యమంత్రి కార్యాలయం బాధ్యత లేకుండా ఎలా విడుదల చేస్తారు
డీపీఆర్ బయట పెట్టండి. నొక్కి నొక్కి అడుగుతున్నా సమాధానం చెప్పాలి
గోబెల్స్ ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారనీ ధ్వజమెత్తారు
బిఆర్ఎస్ పార్టీ అన్ని ఆలోచించి నిర్ణయం తీసుకున్నది
మూడు లేఖల ద్వారా తమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవని తేల్చిన తర్వాతనే మేడిగడ్డకు పోవాల్సి వచ్చిందన్నారు
అన్ని కొనగలం కానీ, నీళ్లను కొనలేం అంటున్న రేవంత్ రెడ్డి ఎందుకు నీళ్లు లిఫ్ట్ చేయడం లేదు.
ఎంపీ చామల కిరణ్ మాట్లాడుతున్నరు, లెవల్ లేదు ఎట్ల లిఫ్ట్ చేస్తం అని, లెవల్ ఉన్నప్పుడు కన్నెపల్లి నుంచి ఎందుకు లిఫ్ట్ చేయలేదు. గడ్డిపీకారా?
కరువును తరిమి తరిమి కొట్టే శక్తి ఉన్నది కాళేశ్వరంకు.
ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరువనీ అన్నారు

విశ్రాంత ఐపీఎస్ అధికారి భార్య సంచలనాత్మక హత్య, దోపిడీ కేసును ఛేదించిన హైదరాబాద్ నగర పోలీస్

నేపాల్‌కు చెందిన అంతర్జాతీయ ముఠాలోని నలుగురు నిందితుల అరెస్ట్

హైదరాబాద్ అక్టోబర్ 26 జన తెలంగాణ



హైదరాబాద్ నగరంలో తీవ్ర సంచలనం సృష్టించిన విశ్రాంత ఐపీఎస్ అధికారి భార్య హత్య మరియు దోపిడీ (వీబతీఎవతీ టశీతీ +ఖఅఅ) కేసును హైదరాబాద్ నగర పోలీస్ విభాగానికి చెందిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (ూ×ు – నేపాల్ గ్యాంగ్) మరియు జూబ్లీహిల్స్ పోలీసులు సంయుక్త ఆపరేషన్‌లో విజయవంతంగా ఛేదించారు. నేపాల్‌కు చెందిన అంతర్జాతీయ ముఠాలోని ఒక మహిళ సహా నలుగురు కీలక నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి ?51,130/- నగదుతో పాటు కీలక ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు.

కేసు పూర్వాపరాలు:

నేరం జరిగిన సమయం ఉ ప్రదేశం: 07/08-05-2026 మధ్యరాత్రి, జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రశాసన్ నగర్‌లో ఉన్న విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ రాయ్ వినయ్ రంజన్ నివాసంలో ఈ ఘాతుకం జరిగింది.

బాధితురాలు: శ్రీ రాయ్ వినయ్ రంజన్ (ఖూూ =వ్ఎ.) గారి భార్య తనుజ రంజన్.

ఫిర్యాదు: 08-05-2026 ఉదయం 10:58 గంటలకు బాధితురాలి కుమార్తె ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా జూబ్లీహిల్స్ పీఎస్‌లో క్రిమినల్ కేసు (జతీ. చీశీ. 307/2026, ఖ/ూ 103(1), 310(3) దీచీూ) నమోదు చేయబడింది. ఫిర్యాదుదారు బెడ్‌రూమ్‌లోకి వెళ్లి చూడగా తనుజ రంజన్ చేతులు కట్టేసి, నోటిలో గుడ్డలు కుక్కి మృతి చెంది ఉన్నారు.

సంఘటనా స్థలం: బెడ్‌రూమ్‌లోని బీరువాలు పగలగొట్టి, 225 గ్రాముల బంగారు ఆభరణాలు ఇతర విలువైన వస్తువులు దోచుకెళ్లారు. ఆ ఇంట్లో పనిచేస్తున్న నేపాల్‌కు చెందిన పనిమనిషి ధర్మ అలియాస్ కల్పన పరారైంది, ఆమె మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేయబడింది.

ప్రాథమిక విచారణ: జూబ్లీహిల్స్ పోలీసులు, టాస్క్ ఫోర్స్ సిసిఎస్ బృందాలతో కలిసి సీసీటీవీ ఫుటేజ్, సిడిఆర్ (జణ=) విశ్లేషణ ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు. 22-05-2026న టాస్క్ ఫోర్స్ బృందాలు ప్రధాన నిందితుడు సునీల్ బహదూర్ ఔజీ అలియాస్ సునీల్ పరియార్, మరియు చోరీ సొత్తును కొనుగోలు చేసిన దిలీప్ బహదూర్ మిజార్ అలియాస్ సోనార్‌లను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 26 గ్రాముల చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (ూ×ు) ఏర్పాటు:

తెలంగాణ రాష్ట్రంలోని మూడు కమిషనరేట్ల పరిధిలో నేపాల్ ముఠాలు వరుసగా నేరాలకు పాల్పడుతుండటాన్ని తీవ్రంగా పరిగణించిన హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ 19-05-2026న ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (ూ×ు) ఏర్పాటు చేశారు. ఈ బృందంలో ఒక ఇన్‌స్పెక్టర్, ఇద్దరు సబ్-ఇన్‌స్పెక్టర్లు మరియు 16 మంది సిబ్బంది ఉన్నారు.

ఈ ఎస్ఐటీ బృందం కమిషనర్ టాస్క్ ఫోర్స్ డీసీపీ శ్రీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, ఖూూ గారి పర్యవేక్షణలో, ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ జి.ఎస్. డానియల్ శాంతి కుమార్ గారి నాయకత్వంలో పనిచేసింది.

నిందితుల అరెస్ట్:

ఎస్ఐటీ మరియు జూబ్లీహిల్స్ పోలీసులు సుదీర్ఘ సాంకేతిక నిఘా, నిరంతర ట్రాకింగ్ ద్వారా 26-10-2026న నాంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో పరారీలో ఉన్న నలుగురు కీలక నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

అరెస్టయిన నిందితుల వివరాలు:

1.ధర్మ తిరువా అలియాస్ కల్పన అలియాస్ భీమ్లా బిశ్వకర్మ (26 సం.), వృత్తి: పనిమనిషి, స్వస్థలం: బోలో, సుర్ఖేత్ జిల్లా, నేపాల్.
2.గణేష్ బి.కె. అలియాస్ గణేష్ బిశ్వకర్మ అలియాస్ దినేష్ థాపా (31 సం.), వృత్తి: కూలీ, నివాసం: పూణే, మహారాష్ట్ర, స్వస్థలం: దైలేఖ్ జిల్లా, నేపాల్.
3.చంద్ర బహదూర్ తమంగ్ అలియాస్ రంజీత్ థాపా అలియాస్ శంకర్ చంద్ర లామా అలియాస్ కాంచా (44 సం.), వృత్తి: వంటమనిషి, స్వస్థలం: దోలాఖా జిల్లా, నేపాల్.
4.గణేష్ బహదూర్ షాహీ (37 సం.), వృత్తి: వాచ్‌మెన్, నివాసం: దేహు రోడ్, పూణే, స్వస్థలం: కైలాలి జిల్లా, నేపాల్.

దర్యాప్తు మరియు సుదీర్ఘ వేట:

ఎస్ఐటీ బృందాలు నిందితుల కోసం బెంగళూరు, ముంబై, పూణే, సూరత్, పాట్నా, ఢిల్లీ, లక్నో మరియు ఉత్తరాఖండ్ వంటి అనేక రాష్ట్రాలలో విస్తృతంగా గాలించాయి.

భారత్-నేపాల్ సరిహద్దు ప్రాంతాలలో దాదాపు 5 నెలలకు పైగా క్యాంప్ చేసి, కొండ ప్రాంతాలు సుదూర గ్రామాలలో శ్రమించి నిందితుల కదలికలపై సమాచారం సేకరించాయి.

నిందితులు తదుపరి బెంగళూరు మరియు ఢిల్లీలలో కూడా ఇదే తరహా దోపిడీలకు పథకం పన్నినట్లు తేలింది. ఈ అరెస్ట్‌తో ఆ క్రొత్త నేరాలను పోలీసులు సమర్థవంతంగా అడ్డుకున్నారు.

ఎస్ఐటీ సాధించిన ఇతర విజయాలు:

ఈ ఆపరేషన్ సమయంలో, ఎస్ఐటీ బృందం పరారీలో ఉన్న నేపాల్ నిందితులపై ఉన్న 5 పాత నాన్-బెయిలబుల్ వారెంట్లను (చీదీఔం) అమలు చేసింది:

1.లోకేష్ గోపి శర్మ (నారాయణగూడ పీఎస్ కేసు)
2.థాపా విశాల్ కుమార్ (ముషీరాబాద్ పీఎస్ కేసు)
3.ప్రకాష్ ఖత్రి (ముషీరాబాద్ పీఎస్ కేసు)
4.అమర్ బహదూర్ చంద్ (సైఫాబాద్ పీఎస్ కేసు)
5.కమల్ పరియార్ (ఆర్‌జీఐ ఎయిర్‌పోర్ట్ పీఎస్ కేసు)

అలాగే, తెలంగాణ, కర్ణాటక, గుజరాత్ మహారాష్ట్రలలో 8 దోపిడీ కేసుల్లో నిందితుడైన జీవన్ చంద్ అలియాస్ జిబన్ అనే అంతరాష్ట్ర నేరస్థుడిని కూడా ఎస్ఐటీ బృందం అరెస్ట్ చేసింది.

ప్రజలకు హైదరాబాద్ నగర పోలీస్ విజ్ఞప్తి:

ఇంట్లో పనివారు, వంటమనుషులు, వాచ్‌మెన్లు మరియు కేర్‌టేకర్లను నియమించుకునేటప్పుడు ప్రజలు, అపార్ట్‌మెంట్ అసోసియేషన్లు గేటెడ్ కమ్యూనిటీలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

తప్పక పాటించాల్సిన భద్రతా నియమాలు:

1.అధికారిక గుర్తింపు కార్డుల పరిశీలన: పనిలో చేర్చుకునే ముందు ఐడీ కార్డు కాపీలు (ఓటర్ ఐడీ, నేషనల్ ఐడీ) తీసుకోవడమే కాకుండా, యూపీఐ (ఖూ×) లేదా ఇతర మార్గాల ద్వారా వారి అసలు పేరును నిర్ధారించుకోవాలన్నారు
2.బంధువుల వివరాలు: భారతదేశంలో నివసిస్తున్న వారి కనీసం 5 మంది సమీప బంధువుల ఫోన్ నంబర్లు తీసుకుని, వారితో మాట్లాడి వారి వివరాలు సరిచూసుకోవాలనీ పేర్కొన్నారు
3.పూర్వ అనుభవం ఉ నివాస వివరాలు: గడచిన 2-3 సంవత్సరాలుగా వారు ఎక్కడ నివసించారు, ఎక్కడ పనిచేశారో తెలుసుకుని, పూర్వ యజమానులతో మాట్లాడిన తర్వాతే పనిలో చేర్చుకోవాలనీ తెలిపారు
4.అనుమానాస్పద కదలికలపై నిఘా: కొత్తగా చేరిన పనివారి ప్రవర్తన, బీరువా తాళాలు, నగలు, నగదు లేదా సీసీటీవీ కెమెరాల పట్ల వారు చూపే అనవసర ఆసక్తిని గమనించాలి. ఇంట్లో ఆర్థిక విషయాలు, ప్రయాణ వివరాలు వారి ముందు మాట్లాడకూడదు.
5.పరిశీలన (ూశీశ్రీఅఎవ ఎవతీఅటఅఎఘ్అశీఅ): నివాస ప్రాంత స్థానిక పోలీస్ స్టేషన్‌లో పనివారి వివరాలు ఇచ్చి పోలీస్ వెరిఫికేషన్ తప్పనిసరిగా చేయించాలన్నారు

ఏదైనా అనుమానాస్పద సమాచారం లేదా అవసరాల కోసం వెంటనే 100 లేదా 112 కి కాల్ చేయండి, లేదా హైదరాబాద్ సిటీ పోలీస్ వాట్సాప్ హెల్ప్‌లైన్ 94906 16555 కు మెసేజ్ చేయండి.

"నివారణే ఉత్తమమైన మార్గం -- జాగ్రత్తగా ఉండండి, సురక్షితంగా ఉండండి."

ఎల్ నినో పై ప్రభుత్వం ప్రజలకి నిజాలు చెప్తుంది

చరణ్ కౌశిక్ యాదవ్ కార్పొరేషన్ చైర్మన్

హైదరాబాద్ అక్టోబర్ 26 జన తెలంగాణ



ఎల్ నినో పై ప్రభుత్వం ప్రజలకి నిజాలు చెప్తుంది
ఆహార కొరత లేదు కానీ వర్షపాతం తక్కువగా నమోదు కావటం వల్ల నీటి కొరత ఏర్పడుతోంది
గ్రేటర్ హైదరాబాద్ లో ప్రతిరోజూ వాటర్ 260 కోట్ల లీటర్లు వాడుతున్నారు అందులో 130 కోట్ల లీటర్లు వృధా అయుతున్నాయి బెంగుళూర్ లో 160 కోట్ల లీటర్లు చెన్నై లో 120 కోట్ల లీటర్లు వాడుతున్నారు.జనాభా మూడు నగరాలలో సమానంగా ఉన్నది.
కృష్ణ నదిలో 66% గోదావరి నదిలో 44% లోటు ఉన్నది
హైదరాబాద్,మేడ్చల్ రంగారెడ్డి లో అతితక్కువ వర్షపాతం నమోదు అయిందన్నారు
ఎల్ నినో ఎలా అధిగమించాలి అని దేశం మొత్తంఆలోచిస్తుంటే
బిఆర్ ఎస్ మాత్రం ప్రభుత్వం మీద ఎలా విషం చిమ్మలో అని ఆలోచిస్తుందనీ అన్నారు
సీఎం ప్రజలను అప్రమత్తం చేసే ప్రయత్నం లో నీటిని వృధా చెయ్యొద్దు అని సీఎం చెప్పారు
కానీ కాంగ్రెస్ వచ్చింది కరువు తెచ్చింది అని బీఆర్ ఎస్ ప్రచారం చేస్తుందనీ తెలిపారు
ఒక పక్క కేంద్రం సాయం చెయ్యడం లేదు
బీఆర్ఎస్ ,బిజెపి కి అదేం పట్టటం లేదనీ అన్నారు
ఎల్ నీనో వల్ల కరోనా కంటే ఘోరమైన పరిస్థితులు మనం ఎదుర్కోవలసి ఉంది
కరోనా ప్రజలకి మాత్రమే వచ్చింది కానీ ఎల్ నినో ప్రభావం జంతువులు పైన కూడా ఉంటుంది
నీళ్లు దొరకకా జంతువులు ఉళ్లమీదకి వచ్చేవకాశం ఉన్నది కాబట్టి ప్రజలు అప్రమంతా ఉండాలనీ
ఇప్పుడు ప్రదానం గా వచ్చే వాటర్ సమస్య పై సిఎం అప్రమత్తం చేస్తున్నారు ప్రజలని
రాజకీయాల కోసం బిఆర్ ఎస్ ప్రజల జీవితాలు తో ఆటలు ఆడొద్దు అని తెలిపారు
50 నుండి 70 డిగ్రీలు వరకు వేడి పెరిగే అవకాశం ఉంది
అందుకే వరి లాంటి పంటలు వేస్తే రైతులు నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడే అవకాశాలు ఉన్నాయి కాబట్టి ప్రత్యామ్నయ పట్టాలు వేయాలని కోరుతున్నాము అని పేర్కొన్నారు

గాంధీ భవనంలో ధీనబంధు

హైదరాబాద్ అక్టోబర్ 26 జన తెలంగాణ



గాంధీ భవనంలో ధీనబంధు కార్యక్రమములో బాగంగా పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు ూజ డిపార్ట్‌మెంట్ చేపట్టిన కార్యక్రమం గురించి వివరించిన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఎమ్మెల్యే మానకొండూర్, చైర్మన్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ , డాక్టర్ గడ్డం శ్రీనివాస్ వైస్ చైర్మన్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి, అలాగే ధళితుల సమస్యలపై వచ్చిన పిర్యాదులను స్వీకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సోలోమన్ బాబు రాష్ట్ర కార్యదర్శి పాల్గొనడం జరిగింది

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం అక్టోబర్ 27, 2026

కాళేశ్వరం కమిషన్ల కోసం కట్టి, ప్రజలను కరువులోకి తీసుకొచ్చింది కల్వకుంట్ల కుటుంబమే

ఈ విషయం డిల్లీ నుంచి గల్లీ దాకా అందరికీ తెలిసిందే
కన్నేపల్లిని కన్నె పిల్ల అని కేటీఆర్ కలవరిస్తున్నట్లు ఉన్నాడు
కన్నెపిల్ల కాదురా బాబు అది కన్నెపల్లి పంప్ హౌస్
కాళేశ్వరం విషయంలో ఎలాగూ వాస్తవాలు, చెప్పలేదు,
ఈ కరువు విషయంలో కూడా అసత్యాలు ప్రచారం చేస్తున్నారు.
ఎల్ నినో పై ప్రభుత్వం వాస్తవ విషయాలను ప్రజలకు చెప్పే ప్రయత్నం చేస్తోంది.



హైదరాబాద్ అక్టోబర్ 26 జన తెలంగాణ

ఒకటికి రెండు సార్లు అసెంబ్లీలో ముఖ్యమంత్రి వాస్తవ పరిస్థితి వివరించే ప్రయత్నం చేశారు అని పేర్కొన్నారు
మీ అయ్యా...అసెంబ్లీకి రాడు, మీరు రాకపోతిరి, మీకు వాస్తవ విషయాలు తెలియవాయే అని
కాళేశ్వరం కింద ఉన్న, దేవాదుల, సీతారామ ప్రాజెక్టు దగ్గర నీళ్లు ఎత్తిపోస్తున్నాము.
సోయి లేని, కండ్లు లేని బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు.
ఆంధ్రాకు ఏమైనా,
మీ అయ్యా లెక్కారోజా గారి రొయ్యల పులుసు తాగి, రాయలసీమను రతనాల సీమ చేస్తామని, నీళ్లు దోచిపెట్టలేదనీ
మీరేమో కాళేశ్వరం నుంచి నీళ్లు డైరెక్ట్ ఆకాశం నుంచి ఆంధ్రాకు పోతున్నట్లు తప్పుడు కూతలు కూస్తున్నారనీ మండిపడ్డారు
కాళేశ్వరం కింద నీళ్లు, ఎక్కడకు పోతాయి, ఏ ప్రాజెక్ట్ లోకి పోతాయి, నీకు తెలియకపోతే మీ అయ్యాను అడుగు. అని
ఎట్లాగూ నిన్ను మీ అయ్యా రానియ్యడం లేదు.నీ కొడుకుని అయినా తీసుకునిపో
విపత్కర సమయంలో ప్రజలకు వాస్తవాలు వివరించాల్సింది పోయి... అవాస్తవాలు ప్రచారం చేయడం సరికాదు.
కరోనా సమయంలో కూడా మీ అయ్యా ముఖ్యమంత్రి గా ఉండి, ప్రజలను గైడ్ చేయాల్సింది పోయి పారసెట్మోల్ వేస్తే పోతుందని హేళన చేశాడనీ గుర్తు చేశారు
ఎల్ నినో పై ప్రజలకు వాస్తవ విషయాలను చెప్పే ప్రయత్నం చేస్తున్నామనీ
ఇప్పటికైనా, తప్పుడు ఆలోచనలు మానుకొని,
ఎల్లుండి ఎల్ నినో పై జరిగే అఖిలపక్ష సమావేశంకు మీ అయ్యాను తీసుకుని రా అని తెలిపారు
కేటీఆర్ కన్ను పడితే... ఖతమే.
అమ్మాయిలు హైదరాబాద్ వదిలి పారిపోయారనీ
కేటీఆర్ అరాచకాలకు ఎంతో మంది అబలాలు ఆగమయ్యారు
వాళ్ల కుటుంబాల పాపం తప్పకుండా కేటీఆర్ కు తగులుతుందన్నారు
అనాడు సర్కారు సొమ్ముతో సోకులు. అని
ప్రైవేట్ చాపర్లలో మహిళలతో షికార్లు అని
కేటీఆర్ చేసిన దురాగతాలకు అంతే లేదనీ
నేను చెప్పే ఆరోపణలు అవాస్తవమని చెప్పే ధైర్యం కేటీఆర్ కు లేదు, ఎందుకంటే అవన్నీ నిజం. అని
కాదంటే, నేను ఆధారాలతో సహా నిరూపించడానికి సిద్ధం. అని తెలిపారు
కేటీఆర్ అసలు పేరు అజయ్.ఎమ్మెల్యే టికెట్ కోసం కేసీఆర్, తారక రామారావు అని మార్చాడనీ
గత పదేళ్లలో కూడా కేటీఆర్ మారు పేర్లతో చాలా మాయలు చేశాడు అని పేర్కొన్నారు
కే రామ్, రామ్ కేటీ పేర్లతో పేరు మార్చుకుని, ప్రైవేట్ జెట్ లో మహిళలతో నువ్వు చేసిన విలాసాలు, వినోదాలు, అంతా నాకు తెలుసు.
డైరెక్ట్ దుబాయ్ వెళ్లకుండా.వయా డిల్లీ, ముంబయి మీదుగా నీతో పాటు వెళ్ళిన ఆ నలుగురు మహిళా ప్రముఖుల్లో ఇద్దరు సినిమా నటీమణులు ఎవరో నాకు తెలుసన్నారు
నేను చెప్పేది వాస్తవం కాదో, అవునో నువ్వే చెప్పు.
మీరు అధికారంలో ఉన్నపుడు నన్ను కూడా దీ=నా లోకి రావాలన్న మాట వాస్తవం కాదా అని గుర్తు చేశారు
నేను రానని అన్నందుకే నాపై రాజకీయ కక్ష.
నువ్వు చేసిన బాగోతాలన్నీ
చెబితే నీ భార్య బాధపడతదనే ఇన్నాళ్లు చెప్పలేదనీ
కానీ ఇప్పుడు తప్పదం లేదు. నువ్వు చేసిన బాగోతాలు 20 రోజులే కాదు, 20 నెలలు మాట్లా డొచ్చు.
తప్పుకుంటే పోతే కేటీఆర్ బాగోతాలు బయటపడుతూనే ఉన్నాయన్నారు
ఆ మహిళా బాధితుల పాపం కేటీఆర్ కు తప్పకుండా తాకుతుందనీ
ఎంతో మంది మహిళల జీవితాలు ఆగం చేసిన నీచమైన చరిత్ర కేటీఆర్ ది.
ముందుగానే తప్పించుకోవడానికే కేటీఆర్ పేర్లు మార్చుకొని ఎన్నో డ్రామాలు చేశారనీ అన్నారు
కేటీఆర్ వేధింపులు తట్టుకోలేక ఎంతో మంది హైదరాబాద్ వదిలి వెళ్లిపోయారనీ
కేటీఆర్ అసలు పేరు, అజయ్, కేవలం ఎమ్మెల్యే టికెట్ కోసం మీ నాయన నీ పేరు మార్చాడు
ఇది మీ నీచమైన చరిత్ర అని అన్నారు

అవినాష్ పాండేకు ఘన సన్మానం



హైదరాబాద్ అక్టోబర్ 26 జనత తెలంగాణ

గాంధీ భవన్ లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి అవినాష్ పాండే సోమవారం రోజున గాంధీ భవన్ కు వచ్చిన సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సన్మానించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

ఓటరు నమోదు బాధ్యత ముమ్మాటికీ ఎన్నికల కమిషన్ పైనే ఉన్నది

మాజీమంత్రి, బిఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్



హైదరాబాద్ అక్టోబర్ 26 జన తెలంగాణ

గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమం లో జరుగుతున్న తప్పిదాలపై ఎన్నికల కమిషన్ జజూ సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన తలసాని శ్రీనివాస్ యాదవ్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రతినిధుల బృందం
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సహకారంతో నమోదు కార్యక్రమం చేపట్టే అవకాశం ఉన్నా ఎన్నికల కమిషన్ బాధ్యతగా వ్యవహరించడం లేదనీ మండిపడ్డారు
నవంబర్ 6 తో గడువు ముగియనున్న ఇప్పటి వరకు కనీసం దీూా లను నియమించలేదు.. ఎలాంటి ప్రచారాలు నిర్వహించలేదు
ూ×= కార్యక్రమంతో లక్షలాది ఓట్లు తొలగించిన ఎన్నికల కమిషన్ తమకేమీ పట్టనట్లుగా ఉందనీ
ఇప్పటికైనా ఇంటింటికీ వెళ్ళి ప్రతి గ్రాడ్యుయేట్ ను ఓటరుగా నమోదు చేసేలా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు

సేంద్రియ వ్యవసాయమే మేలు

రైతులకు వ్యవసాయ సంచాలకులు డా. బి. గోపి ఐఏఎస్ సూచన
ఎల్‌నినో నేపథ్యంలో వరి వద్దు, ఆరుతడి పంటలే ముద్దు;
ఖేత్ బచావో అభియాన్‌లో భాగంగా దుబ్బచెర్లలో క్షేత్రస్థాయి పర్యటన
పప్పుజాతి, నూనెగింజల పంటలను సాగు చేయాలి
పశుగ్రాసం కొరత రాకుండా స్వల్పకాలిక పశుగ్రాస పంటలు సాగు చేయాలని పిలుపు
ఖేత్ బచావో అభియాన్ -- సాగు భూమి సంరక్షణపై రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ సంచాలకులు డా. బి. గోపి, ఐఏఎస్



హైదరాబాద్ అక్టోబర్ 26 జన తెలంగాణ

సోమవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం దుబ్బచెర్ల గ్రామంలో పర్యటించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో పాల్గొని, రైతులతో నేరుగా మాట్లాడారు.
ఈ వానాకాలంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదని, జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గాయని, భూగర్భ జలాలు అడుగంటాయని సంచాలకులు తెలిపారు. రాబోయే ఏడెనిమిది నెలల్లో ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండే సూచనలున్నందున, రైతులు ఈ యాసంగిలో వరి సాగు చేయవద్దని కోరారు. తక్కువ నీటితో, తక్కువ కాలంలో చేతికొచ్చే ఆరుతడి పంటలను మాత్రమే ఎంచుకోవాలని, పప్పుజాతి, నూనెగింజల పంటలను సాగు చేయాలని సూచించారు.
మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న కూరగాయలు, పండ్ల తోటల సాగుపై దృష్టి పెట్టాలని, అంతర్జాతీయంగా గిరాకీ ఉన్న ఆయిల్ పామ్ సాగును చేపట్టాలని రైతులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా హైదరాబాద్‌కు అతి సమీపంలో ఉండటం వల్ల ఇక్కడి రైతులు పండించిన కూరగాయలకు అధిక డిమాండ్ ఉంటుందని, అధిక గిరాకీ ఉన్న పంటలు పండిస్తే మంచి ఆదాయం పొందవచ్చని వివరించారు.
ప్రస్తుత పరిస్థితుల్లో పశు సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, పశుగ్రాసం కొరత రాకుండా స్వల్పకాలిక పశుగ్రాస పంటలు సాగు చేయాలని కోరారు.
పంట సాగులో నేల సంరక్షణే అత్యంత కీలకమని సంచాలకులు అన్నారు. నేలను కాపాడుకుంటేనే దిగుబడులు, రైతు ఆదాయం పెరుగుతాయని, భావితరాలకు సాగుయోగ్యమైన భూమిని అందించగలమని చెప్పారు. సమగ్ర సస్యరక్షణ, సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు పాటిస్తూ, వ్యవసాయ శాస్త్రవేత్తలు సిఫార్సు చేసిన మేరకే ఎరువులు, పురుగుమందులు వాడాలని సూచించారు. భూసార పరీక్షల ఆధారంగా అవసరమైన మేరకే వాడుతూ, క్రమంగా వాటిపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడం రైతులకు, నేలకు మేలు చేస్తుందని అభిప్రాయపడ్డారు. వీలైతే ప్రతి రైతు కనీసం ఒక ఎకరంలో రసాయన రహిత ప్రకృతి వ్యవసాయం చేయాలని, సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయలు, పండ్లకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉందని తెలిపారు.
రైతు క్షేత్రం సందర్శన
సమావేశం అనంతరం సంచాలకులు గ్రామానికి చెందిన రైతు శ్రీ సీతారాములు క్షేత్రాన్ని సందర్శించారు. సొంతంగా 10 ఎకరాలు, కౌలుకు తీసుకున్న 15 ఎకరాలు కలిపి మొత్తం 25 ఎకరాల్లో ఆయన ఈత, ఆయిల్ పామ్, వరి, కూరగాయలు, ఆకుకూరలు సాగు చేస్తున్నారు. పంటల పరిస్థితిని పరిశీలించిన సంచాలకులు, సాగు విధానాలు, ఎదురవుతున్న సమస్యల గురించి రైతుతో ముచ్చటించి అడిగి తెలుసుకున్నారు.
విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ప్రతిజ్ఞ
కేంద్ర ప్రభుత్వం ఈ నెల 26 నుంచి నవంబర్ 1 వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తోంది. 'సమగ్రతతో సుసంపన్నత' అనే ఇతివృత్తంతో జరుగుతున్న ఈ వారోత్సవాల ఉద్దేశం అవినీతి నిర్మూలన, పారదర్శకత, నైతిక విలువలను పెంపొందించడం. ఇందులో భాగంగా సంచాలకులు, అధికారులు, రైతులతో కలిసి సమగ్రత ప్రతిజ్ఞ చేశారు.
ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి సుజాత, కృషి విజ్ఞాన కేంద్రం సంచాలకులు డా. చంద్రకాంత్, ఉద్యాన విషయ నిపుణులు శ్రీకృష్ణ, పశువైద్య విషయ నిపుణులు డా. సుధీర్, జిల్లా పశువైద్య, పశుసంవర్ధక అధికారి డా. దిలీప్, మహేశ్వరం సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారి, సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.
డాక్టర్ బి గోపి ఐఏఎస్ సంచాలకులు వ్యవసాయ శాఖ, తెలంగాణ

జోరందుకున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియ



కూకట్పల్లి అక్టోబర్ 26 జన తెలంగాణ

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పాత బోయినపల్లి 262వ డివిజన్‌లో అధ్యక్షులు అరవింద్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ ప్రభుత్వ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రాడ్యుయేట్లు ఓటరు నమోదులో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా బండి రమేష్ గారు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలని పిలుపునిచ్చారు. రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ సామ రామ్మోహన్ రెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో దండుగుల యాదగిరి, అరవింద్, కిషోర్, సాహింస, మల్లికార్జున యాదవ్, రాజేందర్, శివ, అస్లాం, శ్రీరామ్, అస్లాం పాషా, కుమార్ స్వామి, గౌస్, ఆదిల్, అస్సర్, సతీష్ పటేల్, అమీర్, హిజాజ్, విజయలక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ 4.45 గ్రాముల ఎండిఎంఐ పట్టివేత..

ఎక్సైజ్ ఎస్టీఎఫ్ (ఖఖీ) 4.45 గ్రాముల వీణహీూా, వోక్స్‌వ్యాగన్ పోలో కారు, మినీ వెయింగ్ మిషన్, 2 ఖరీదైన మొబైల్స్ స్వాధీనం.
-- ఒకరి అరెస్ట్
వృత్తి ఫోటోగ్రాఫర్ వీడియోగ్రఫీ. తీరిక సమయాల్లో అధిక సంపాదన కోసం డ్రగ్స్ అమ్మకానికి పాల్పడుతున్న టీం ను ఎక్సైజ్ ఎస్ టి ఎఫ్ బి టీం సిఐ రమేష్ సిబ్బంది కలిసి పట్టుకున్నారు.
ఈ కేసులో ముగ్గురు నిందితుల్లో ఒకరి అరెస్టు కాగా మరో ఇద్దరు పరారీలో ఉన్నారు.
అందరూ నిందితులు రాజమండ్రి ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు.
అందరూ మణికొండలో నివాసం ఉంటారు.



హైదరాబాద్ అక్టోబర్ 26 జన తెలంగాణ

ఖాజాగూడ – నానక్‌రామ్‌గూడ సర్వీస్ రోడ్డు వద్ద కారులో వీణహీూా డ్రగ్స్ ఉంచుకుని వినియోగదారులకు విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న ఒక నిందితుడిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని, అతని వద్ద నుండి 4.45 గ్రాముల వీణహీూా
నేరానికి ఉపయోగించిన వోక్స్‌వ్యాగన్ పోలో కారు, చిన్న డిజిటల్ తూకం యంత్రం మరియు 2 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.
అధికారుల పర్యవేక్షణ ం దాడి
ఎస్. రమేష్, ప్రొహిబిషన్ ం ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ (జ×), ూఖీ టీమ్ సంతోష్, ప్రసాద్, ప్రభు, సతీష్, రాహుల్ తనిఖీల్లో పాల్గొన్నారు.
ఖాజాగూడ – నానక్‌రామ్‌గూడ సర్వీస్ రోడ్డు వద్ద నిఘా ఉంచి ఎరుపు రంగు వోక్స్‌వ్యాగన్ పోలో కారు వద్ద అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తిని ఆకుల సాయి రామ్ చుట్టు ముట్టి అదుపులోకి తీసుకున్నారు.
నిందితుల వివరాలు:
ి ూా1 , ఆకుల సాయి రామ్ ను అరెస్టు చేశారు.
నిందితుడు ప్రస్తుత నివాసం: మణికొండ, హైదరాబాద్ ఉంటున్నాడు.
ఈ కేసులో ూా2 రామిరెడ్డి మహేష్ రెడ్డి,.ూా3 తాండ్ర హరిశ్చంద్ర పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు.
స్వాధీనం చేసుకున్న సొత్తు:
వీణహీూా (మత్తు పదార్థం): 4.45 గ్రాములు
రవాణాకు ఉపయోగించిన కారు: వోక్స్‌వ్యాగన్ పోలో,
డిజిటల్ వెయింగ్ మెషిన్: డ్రగ్స్ తూకం వేసి అమ్మే చిన్న ఎలక్ట్రానిక్ త్రాసు (1)
మొబైల్ ఫోన్లు (2)ను స్వాధీనం చేసుకున్నారు.
ూా1 (ఆకుల సాయి రామ్) సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో ూా2 మరియు ూా3 ల వద్ద నుండి రూ. 25,000/- నగదు చెల్లించి వీణహీూా కొనుగోలు చేశాడు.
నగరంలోని యువతకు, కస్టమర్లకు చిన్న డిజిటల్ త్రాసుతో తూకం వేసి గ్రాములకు రూ. 10 వేల లెక్కన ఎక్కువ ధరకు విక్రయించి లాభాలు ఆర్జిస్తున్నాడు.
పట్టుబడిన నిందితుడిని, స్వాధీనం చేసుకున్న డ్రగ్స్, కారు మరియు ఇతర సామగ్రిని తదుపరి చట్టపరమైన విచారణ నిమిత్తం కొండాపూర్ ప్రొహిబిషన్ ం ఎక్సైజ్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ (ూఓ) కు అప్పగించారు.
పరారీలో ఉన్న మిగిలిన ఇద్దరు నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు ముమ్మరం చేశారు.
రాష్ట్రంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అవినాష్ మోహంతి ఇచ్చిన ఆదేశాల మేరకు ఎస్టిఎఫ్ బీటింగ్ ఈ డ్రగ్స్ ను పట్టుకున్నారు. రక్షణ పట్టుకున్న టీమును ఆయన అభినందించారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

స్మార్ట్ మీటర్ల ముఖ్య ఉద్దేశం ఆదాయం పెంచడం కాదు --

వినియోగదారులకు పారదర్శకమైన, నాణ్యమైన సేవలు అందించడమే:

టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేశ్ వి. పాటిల్

హైదరాబాద్ అక్టోబర్ 26జన తెలంగాణ

స్మార్ట్ మీటర్లతో పారదర్శకమైన బిల్లింగ్.. విద్యుత్ వినియోగంపై నిరంతర పర్యవేక్షణ

వినియోగదారులకు మెరుగైన సేవలు, విద్యుత్ పొదుపునకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం

జీడిమెట్ల స్మార్ట్ గ్రిడ్ ప్రాజెక్టు పరిధిలోని షాపూర్‌నగర్ అపురూప కాలనీలో స్మార్ట్ మీటర్లు, ఆటోమేషన్ వ్యవస్థ పనితీరును పరిశీలించిన సీఎండీ

నవంబర్--డిసెంబర్ నెలల్లో పీటీఆర్, డీటీఆర్, ఫీడర్ పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అధికారులకు ఆదేశం

విద్యుత్ వినియోగదారులకు మరింత పారదర్శకమైన, నాణ్యమైన సేవలు అందించడమే స్మార్ట్ మీటర్లు, స్మార్ట్ గ్రిడ్ వ్యవస్థ ప్రధాన లక్ష్యమని తెలంగాణ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జితేశ్ వి. పాటిల్, ఐఏఎస్ గారు స్పష్టం చేశారు. స్మార్ట్ మీటర్ల ఉద్దేశం కేవలం సంస్థ ఆదాయాన్ని పెంచడం కాదని, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం, విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించడం, విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించడమేనని ఆయన పేర్కొన్నారు.

సోమవారం జీడిమెట్ల స్మార్ట్ గ్రిడ్ పైలట్ ప్రాజెక్టు పరిధిలోని షాపూర్‌నగర్ అపురూప కాలనీలో సీఎండీ పర్యటించి స్మార్ట్ మీటర్లు, స్మార్ట్ గ్రిడ్ ఆటోమేషన్ వ్యవస్థ పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

వినియోగదారులతో నేరుగా సంభాషణ

ఈ సందర్భంగా వినియోగదారు శ్రీమతి మద్దిపాటి మాధురి లతతో పాటు పలువురు వినియోగదారులతో సీఎండీ నేరుగా మాట్లాడారు. స్మార్ట్ మీటర్ల పనితీరు, వాటి ద్వారా అందుతున్న సమాచారం, విద్యుత్ వినియోగ వివరాలను తెలుసుకునే విధానం, బిల్లింగ్ ప్రక్రియ, వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.

స్మార్ట్ మీటర్ల ద్వారా వినియోగదారులు తమ రోజువారీ విద్యుత్ వినియోగాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుని, ఏ సమయంలో ఎంత విద్యుత్ వినియోగిస్తున్నారు, వినియోగం ఎప్పుడు పెరుగుతోంది అనే వివరాలను విశ్లేషించుకోవచ్చని సీఎండీ వివరించారు. ఈ సమాచారం ఆధారంగా అవసరానికి అనుగుణంగా వినియోగాన్ని నియంత్రించుకోవడంతో పాటు, విద్యుత్ బిల్లులపై స్పష్టమైన అవగాహన పొందవచ్చని తెలిపారు.

పిల్లల్లో చిన్నప్పటి నుంచే విద్యుత్ పొదుపుపై అవగాహన

విద్యుత్ వినియోగంపై అవగాహనను చిన్నప్పటి నుంచే పిల్లలకు కల్పించాలని సీఎండీ సూచించారు. ఇంట్లో ఎంత కనెక్టెడ్ లోడ్ ఉంది, రోజుకు ఎంత విద్యుత్ వినియోగమవుతోంది, ఏ పరికరాల వల్ల ఎక్కువ విద్యుత్ ఖర్చవుతోంది, బిల్లు ఎందుకు పెరుగుతోంది వంటి అంశాలను పిల్లలకు వివరించడం ద్వారా విద్యుత్‌ను బాధ్యతాయుతంగా వినియోగించే అలవాట్లు పెంపొందించవచ్చని పేర్కొన్నారు. సొంత ఊరికు వెళ్లినప్పుడు కుటుంబ సభ్యులు, స్థానికులతో విద్యుత్ బిల్లులు, వినియోగ నియంత్రణపై చర్చించడం ద్వారా ఈ అవగాహనను సమాజమంతటా విస్తరించవచ్చని తెలిపారు.

జీడిమెట్ల స్మార్ట్ గ్రిడ్ పైలట్ ప్రాజెక్టు -- నేపథ్యం

కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా మంజూరు చేసిన స్మార్ట్ గ్రిడ్ పైలట్ ప్రాజెక్టులలో జీడిమెట్ల ప్రాజెక్టు ఒకటి. రంగారెడ్డి నార్త్ సర్కిల్ పరిధిలోని జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో జీడిమెట్ల, షాపూర్‌నగర్ సెక్షన్లలో అన్ని కేటగిరీలకు చెందిన 11,904 మంది వినియోగదారులను కవర్ చేసేలా ఈ ప్రాజెక్టును రూపొందించారు. నివాస, పారిశ్రామిక వినియోగదారులకు అడ్వాన్స్‌డ్ మీటరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ూవీ×), పీక్ లోడ్ నిర్వహణ, సరఫరా అంతరాయాల నిర్వహణ (ూమీ), విద్యుత్ నాణ్యత పర్యవేక్షణ ఈ ప్రాజెక్టు కీలక కార్యాచరణలు.

కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఈ పథకాన్ని రూ.41.82 కోట్లకు మంజూరు చేసింది. ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు ఆహ్వానించి 2015 అక్టోబర్‌లో మెస్సర్స్ ఈసీఐఎల్, హైదరాబాద్‌కు ూశీ× జారీ చేసి, 2016 మార్చిలో ఒప్పందం కుదుర్చుకున్నారు. ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ బాధ్యతలను సీపీఆర్ఐ, బెంగళూరు నిర్వహించగా, పంపిణీ నెట్‌వర్క్ బలోపేత పనులను సంస్థ డిపార్ట్‌మెంటల్‌గా



చేపట్టింది. 2019 మార్చి 30న ప్రాజెక్టును "గో లైవ్" చేసి వినియోగదారులకు సేవలు ప్రారంభించారు.

సింగిల్ ఫేజ్ స్మార్ట్ మీటర్లు, డిస్ట్రిబ్యూషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఐమీ) పరికరాలకు పరిమితం చేస్తూ నేషనల్ స్మార్ట్ గ్రిడ్ మిషన్ (ూీ+వీ)/కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ప్రాజెక్టు తుది వ్యయాన్ని రూ.29.86 కోట్లుగా ఆమోదించింది. ఇందులో 50% అయిన రూ.14.93 కోట్ల కేంద్ర గ్రాంటును 2022-23లో పూర్తిగా విడుదల చేయగా, మిగిలిన 50% వాటాను సంస్థ సమకూర్చిందనీ తెలిపారు

స్మార్ట్ మీటర్లు, ఆటోమేషన్ పరికరాల ఏర్పాటు

ఈ ప్రాజెక్టులో భాగంగా మొత్తం 8,882 సింగిల్ ఫేజ్ స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయగా, ప్రస్తుతం జీడిమెట్ల సెక్షన్‌లో 5,412, షాపూర్‌నగర్ సెక్షన్‌లో 2,919 -- మొత్తం 8,331 స్మార్ట్ మీటర్లు వినియోగంలో ఉన్నాయి. విద్యుత్ పంపిణీ వ్యవస్థ ఆటోమేషన్ కోసం 11 కేవీ ఫీడర్లపై ఈ క్రింది ఐమీ పరికరాలను అమర్చారు:

ఆటో రీక్లోజర్లు (ూ=o) -- 66: తాత్కాలిక లోపాల సందర్భంలో రక్షణ వ్యవస్థ నిబంధనలకు అనుగుణంగా సరఫరాను స్వయంచాలకంగా పునరుద్ధరిస్తాయి.

సెక్షనలైజర్లు -- 79: లోపం ఏర్పడిన లైన్ విభాగాన్ని మిగిలిన నెట్‌వర్క్ నుండి వేరుచేస్తాయి.

రింగ్ మెయిన్ యూనిట్లు (=వీఖం) -- 54 (3-వే 30, 5-వే 24): రిమోట్ ఆపరేషన్ ద్వారా ఫీడర్ల మధ్య లోడ్ బదిలీకి, సరఫరా పునరుద్ధరణకు ఉపయోగపడతాయి.

ఫాల్ట్ పాసేజ్ ఇండికేటర్లు (ఖీూ×o) -- 31: లోపం ఏర్పడిన ప్రాంతాన్ని వేగంగా గుర్తించడంలో సహాయపడతాయన్నారు

వీటితో పాటు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల లోడ్, ఆయిల్ ఉష్ణోగ్రత, వోల్టేజ్ పరిస్థితులను పర్యవేక్షించేందుకు ట్రాన్స్‌ఫార్మర్ మానిటరింగ్ యూనిట్లు (ఏవీఖం), వినియోగదారులకు వినియోగ వివరాలు చూపేందుకు కన్స్యూమర్ డిస్‌ప్లే యూనిట్లు (జణఖం), అవసరమైన కమ్యూనికేషన్ నెట్‌వర్క్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ఏర్పాటు చేశారన్నారు

స్మార్ట్ గ్రిడ్‌తో వేగవంతమైన సరఫరా పునరుద్ధరణ

11 కేవీ ఫీడర్‌లో లోపం ఏర్పడినప్పుడు ఖీూ×లు, ఆటో రీక్లోజర్లు, సెక్షనలైజర్ల సహాయంతో లోపం ఉన్న విభాగాన్ని గుర్తించి వేరుచేయడం, =వీఖల ద్వారా ఆరోగ్యంగా ఉన్న మిగిలిన విభాగాలకు ప్రత్యామ్నాయ మార్గంలో విద్యుత్ సరఫరాను వెంటనే పునరుద్ధరించడం సాధ్యమవుతుందని అధికారులు సీఎండీకి వివరించారు. దీనివల్ల అంతరాయం ప్రభావిత వినియోగదారుల సంఖ్య, అంతరాయ వ్యవధి గణనీయంగా తగ్గుతాయని తెలిపారు.

స్మార్ట్ మీటర్ల వల్ల ప్రయోజనాలు

పారదర్శకమైన, కచ్చితమైన బిల్లింగ్ -- ప్రతి నెల ఐదో తేదీలోపు బిల్లులు: టీజీఎన్పీడీసీఎల్ జీడిమెట్ల డివిజన్ పరిధిలోని స్మార్ట్ మీటర్ల ద్వారా విద్యుత్ వినియోగ వివరాలు స్వయంచాలకంగా నమోదవుతాయి. ప్రతి నెల ఐదో తేదీలోపు బిల్లులు జనరేట్ చేసి వినియోగదారులకు ూమీ, ఈ-మెయిల్ ద్వారా పంపించే విధానం అమల్లో ఉందని అధికారులు తెలిపారు. మాన్యువల్ మీటర్ రీడింగ్‌పై ఆధారపడటం తగ్గడంతో రీడింగ్‌లో తప్పిదాలు, అంచనా బిల్లుల సమస్యలు తగ్గుతాయి. వినియోగదారులు ఇంట్లో అందుబాటులో లేకపోయినా, మీటర్ కమ్యూనికేషన్ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తే రీడింగ్ సేకరణకు అంతరాయం ఉండదు. అని అన్నారు

విద్యుత్ వినియోగంపై పూర్తి అవగాహన: స్మార్ట్ మీటర్లకు అనుసంధానించిన డిజిటల్ సదుపాయాల ద్వారా వినియోగదారులు రోజువారీ, గంటల వారీ వినియోగ వివరాలను పరిశీలించుకోవచ్చు. గత నెలల వినియోగంతో ప్రస్తుత వినియోగాన్ని పోల్చుకోవడం ద్వారా బిల్లు పెరగడానికి గల కారణాలను అర్థం చేసుకోవచ్చు. నెల ముగిసేలోపే అంచనా బిల్లును తెలుసుకుని, వినియోగాన్ని ముందుగానే నియంత్రించుకోవచ్చు. అని తెలిపారు

విద్యుత్ పొదుపు.. బిల్లులో ఆదా: వినియోగ వివరాలను విశ్లేషించడం ద్వారా అధిక విద్యుత్ వినియోగానికి కారణమవుతున్న ఏసీలు, గీజర్లు, పాత రిఫ్రిజిరేటర్లు వంటి పరికరాల వినియోగాన్ని సమీక్షించుకోవచ్చు. అవసరానికి అనుగుణంగా వాటి వినియోగ సమయాన్ని మార్చుకోవడం, అనవసరంగా పనిచేస్తున్న పరికరాలను నిలిపివేయడం ద్వారా నెలవారీ బిల్లులో ఆదా చేసుకోవచ్చు అని

విద్యుత్ అంతరాయాలను త్వరగా గుర్తించే అవకాశం: స్మార్ట్ మీటర్ల కమ్యూనికేషన్ సదుపాయం ద్వారా విద్యుత్ సరఫరా నిలిచినట్లు, తిరిగి ప్రారంభమైనట్లు సమాచారం సంస్థకు వెంటనే చేరుతుంది. దీనివల్ల అంతరాయాలను గుర్తించి, సమస్య తీవ్రతను అంచనా వేసి, అవసరమైన సిబ్బందిని త్వరగా పంపేందుకు అవకాశం ఉంటుంది. ఈ సదుపాయం మీటర్ సామర్థ్యం, కమ్యూనికేషన్ వ్యవస్థ పనితీరు, నెట్‌వర్క్ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. అని పేర్కొన్నారు

నాణ్యమైన విద్యుత్ సరఫరా నిర్వహణ: స్మార్ట్ మీటర్లు, ట్రాన్స్‌ఫార్మర్ మానిటరింగ్ యూనిట్లు, ఫీడర్ ఆటోమేషన్ వ్యవస్థల ద్వారా లభించే సమాచారాన్ని విశ్లేషించడం వల్ల వోల్టేజ్ హెచ్చుతగ్గులు, అధిక లోడ్ వంటి పరిస్థితులను పర్యవేక్షించి అవసరమైన సాంకేతిక చర్యలు చేపట్టవచ్చు. దీనివల్ల అంతరాయాలను తగ్గించడం, ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్‌ను సమర్థవంతంగా నిర్వహించడం సాధ్యమవుతుందన్నారు

సులభతరమైన డిజిటల్ సేవలు: మొబైల్ యాప్ లేదా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా బిల్లులు, వినియోగ చరిత్ర, ఇతర వివరాలను తెలుసుకునే సదుపాయం కల్పించవచ్చు. భవిష్యత్తులో ఈ డిజిటల్ వ్యవస్థలను విస్తరించడం ద్వారా లోడ్ మార్పులు, ఇతర సేవల ప్రక్రియలను సులభతరం చేయవచ్చు. ప్రీపెయిడ్ వంటి సదుపాయాలు అమలులోకి వస్తే, వినియోగదారులు తమ బడ్జెట్‌కు అనుగుణంగా విద్యుత్ ఖర్చులను ప్రణాళిక చేసుకోవచ్చు.

విద్యుత్ నష్టాల నియంత్రణకు దోహదం: స్మార్ట్ మీటర్ల వినియోగ డేటా, ట్యాంపరింగ్ హెచ్చరికలను విశ్లేషించడం ద్వారా అసాధారణ వినియోగాన్ని గుర్తించి పరిశీలించవచ్చు. విద్యుత్ చౌర్యం, పంపిణీ నష్టాలను నియంత్రించి, పంపిణీ వ్యవస్థ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఇది దోహదపడుతుంది.

స్మార్ట్ మీటర్ వినియోగదారులకు ప్రత్యేక మొబైల్ యాప్ -- నవంబర్ 2026లో అందుబాటులోకి

వినియోగదారులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు టీజీఎస్పీడీసీఎల్ ూజూణూా, ఐటీ విభాగాలు సంయుక్తంగా స్మార్ట్ మీటర్ వినియోగదారుల కోసం ప్రత్యేక మొబైల్ యాప్‌ను అభివృద్ధి చేశాయి. ప్రస్తుతం పరీక్షల దశలో ఉన్న ఈ యాప్‌ను నవంబర్ 2026లో అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ యాప్ ద్వారా రోజువారీ విద్యుత్ వినియోగం, గత మూడు నెలల వినియోగ వివరాలు, అంచనా బిల్లు, వినియోగంలో మార్పుల పర్యవేక్షణ, సరఫరా అంతరాయాలకు సంబంధించిన నోటిఫికేషన్లు వంటి సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి.

నవంబర్--డిసెంబర్ నెలల్లో నెట్‌వర్క్ బలోపేత పనులకు అధికారులు , సిబ్బంది సిద్ధంగా ఉండాలి

రానున్న నవంబర్, డిసెంబర్ నెలల్లో విద్యుత్ వ్యవస్థలో అవసరమైన పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు (ూ=o), డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు (ఐ=o), ఫీడర్లకు సంబంధించిన పనులను ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని సీఎండీ అధికారులను ఆదేశించారు.

విద్యుత్ డిమాండ్, లోడ్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ట్రాన్స్‌ఫార్మర్లు, ఫీడర్ల లోడింగ్, సామర్థ్యాన్ని సమీక్షించి అవసరమైన అదనపు ఐ=లు, ఫీడర్ బైఫర్కేషన్, లోడ్ బ్యాలెన్సింగ్ పనులను గుర్తించాలని సూచించారు. వేసవికి ముందే ఈ పనులు పూర్తి చేసి, సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందేలా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

పర్యటనలో పాల్గొన్న అధికారులు

ఈ పర్యటనలో టీజీఎన్పీడీసీఎల్ డైరెక్టర్ (కమర్షియల్) సీహెచ్. చక్రపాణి మేధ్చల్ చీఫ్ ఇంజనీర్ రమేష్ మేధ్చల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్ ూజూణూా సూపరింటెండింగ్ ఇంజనీర్ చక్రవర్తి డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస్

జీడిమెట్ల, షాపూర్‌నగర్ ఏడీఈలతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నీటి పొదుపుపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

సైబరాబాద్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం

హైదరాబాద్ అక్టోబర్ 26 జన తెలంగాణ



నీటి పొదుపు, పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు జలమండలి ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా సోమవారం సైబరాబాద్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి పరిధిలో జల సంరక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 'సేవ్ వాటర్ -- రీయూజ్ వాటర్' ప్రచార పోస్టర్లను విడుదల చేసి, క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించేందుకు లైన్‌మెన్లకు అనౌన్స్‌మెంట్ పరికరాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ మాట్లాడుతూ.. రానున్న వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని సూచించారు. ప్రతి ఇంట్లో కనీసం 20 శాతం నీటి వినియోగాన్ని తగ్గించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

లైన్‌మెన్లు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో నీటి సరఫరా సమయంలో నీటి పొదుపు, పునర్వినియోగంపై అనౌన్స్‌మెంట్ల ద్వారా ప్రజలను చైతన్యపరచాలన్నారు. పైపులైన్లు, కుళాయిల లీకేజీలను గుర్తించి తక్షణమే అరికట్టాలని సూచించారు. వాహనాలు కడగడం, ఇళ్లను శుభ్రం చేయడం వంటి పనులకు పైపుల ద్వారా నీటిని వృథా చేయకుండా బకెట్లను వినియోగించాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తాగునీరు అవసరం లేని పనులకు శుద్ధి చేసిన నీటిని వినియోగించేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సైబరాబాద్ డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్ నారాయణ, కూకట్‌పల్లి జనరల్ మేనేజర్, డీజీఎంలు, మేనేజర్లు, లైన్‌మెన్లు పాల్గొన్నారు.

ఓటు చోరీని అరికట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి

ఎమ్మెల్యే శ్రీగణేష్

నికోండ్రాబాద్ అక్టోబర్ 26: జన తెలంగాణ



ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది.. ఓటు చోరీ ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధం అని నికోండ్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు కాపాడటం లక్ష్యంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గారి ఆధ్వర్యంలో బాలంరాయిలోని క్లాసిక్ గార్డెన్‌లో నిర్వహించిన "ూూజు దీూజనూూమూ -- ణజుూన దీూజనూూమూ ూూదీనఖ్ూూచీ" కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

ఈ కార్యక్రమానికి ూ×జజ జనరల్ సెక్రటరీ అవినాష్ పాండే, తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ సచిన్ సావత్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ణజజ అధ్యక్షులు దీపక్ జాన్, సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆడం సంతోష్ కుమార్, సనత్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కోట నీలిమ తదితర కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది కేవలం ఒక హక్కు మాత్రమే కాదని, అది దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తి అని పేర్కొన్నారు. సామాన్య పౌరుడి నుంచి ప్రతి ఒక్కరికీ సమాన రాజకీయ హక్కును కల్పించేది ఓటు హక్కేనని, అలాంటి హక్కుకు భంగం కలిగితే ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదమని అన్నారు.

ప్రజలు ఎవరిని ఎన్నుకోవాలనుకుంటే వారినే ఎన్నుకునే స్వేచ్ఛ ఉండాలి. ప్రజల తీర్పే ఎన్నికల ఫలితాలకు ప్రాతిపదిక కావాలి. ఓటర్ల జాబితాలో అవకతవకలు, అర్హులైన ఓటర్ల పేర్ల తొలగింపు, అనర్హుల పేర్ల నమోదు వంటి అంశాలపై ఎక్కడైనా ఫిర్యాదులు లేదా అనుమానాలు వ్యక్తమైతే ఎన్నికల అధికారులు వాటిని పారదర్శకంగా పరిశీలించి, వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు.

ఓటు చోరీకి సంబంధించిన ఆరోపణలను తేలికగా తీసుకోకూడదని, ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారించి, తప్పులు జరిగినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు పూర్తి విశ్వాసం కలిగేలా ఎన్నికల సంఘం వ్యవహరించాలని సూచించారు.

గాయపడిన ఆర్టీసీ కండక్టర్ ప్రవళిక కు యాజమాన్యం కొండంత అండ :

టీజీఎస్ ఆర్టీసీ ఈడీ సిహెచ్. వెంకన్న భరోసా

ఉద్యోగుల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యం... కండక్టర్ ప్రవల్లికపై దాడి చేసిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు:

ఈడీ వెంకన్న స్పష్టం

"ప్రవళిక ఆరోగ్య పరిస్థితి పై ఎప్పటికప్పుడు హెల్త్ బులెటిన్ పరిశీలిస్తున్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి

హైదరాబాద్ అక్టోబర్ 26 జన తెలంగాణ

విధినిర్వహణలో ఉండగా ప్రయాణికురాలి దాడిలో గాయపడి హైదరాబాద్‌లోని సాయి సంజీవని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మణుగూరు డిపో ఆర్టీసీ మహిళా కండక్టర్ ప్రవళికను టీజీఎస్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ) సిహెచ్. వెంకన్న పరామర్శించారు.

సోమవారం పలువు అధికారులతో కలిసి సాయిసంజీవని నేరుగా ఆస్పత్రికి వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతున్న ప్రవళిక ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గాయపడిన ప్రవళికకు మెరుగైన వైద్యం అందించాలని, వైద్య సేవల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని ఆసుపత్రి వైద్యులకు ఈడీ వెంకన్న ప్రత్యేకంగా సూచించారు.

అనంతరం బాధితురాలు ప్రవళికతో పాటు ఆమె కుటుంబ



సభ్యులతో మాట్లాడిన ఈడీ వెంకన్న, వారికి ధైర్యం చెప్పారు.

ఆర్టీసీ యాజమాన్యం ప్రవళికకు ఎల్లవేళలా అండగా ఉంటుందని, ప్రవళిక కు సంస్థ అన్ని విధాలా సంపూర్ణ భరోసా కల్పిస్తుందని స్పష్టం చేశారు. కండక్టర్‌పై దాడికి పాల్పడ్డ నిందితురాలిపై చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా చట్టపరమైన చర్యలు వేగవంతం చేస్తామని తెలిపారు.

విధినిర్వహణలో ఉన్న ఆర్టీసీ సిబ్బందిపై దాడులకు పాల్పడితే ఎంతమాత్రం సహించేది లేదని ఈ సందర్భంగా ఈడీ సిహెచ్. వెంకన్న తీవ్రంగా హెచ్చరించారు. ప్రజాసేవలో నిరంతరం శ్రమిస్తున్న ఉద్యోగుల రక్షణకు యాజమాన్యం ప్రథమ ప్రాధాన్యతనిస్తుందని, ఆర్టీసీ సిబ్బందిపై దాడులకు తెగబడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రవళిక ఆరోగ్య పరిస్థితి పై ఎప్పటికప్పుడు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి లు వైద్యులతో మాట్లాడుతూ ప్రవళిక కు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నారు.

ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం

హైదరాబాద్ అక్టోబర్ 26 జన తెలంగాణ

జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం రోజున కింది అధికారుల సమక్షంలో 'ప్రజావాణి' ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించబడింది:

అదనపు కమిషనర్ (పరిపాలన), జీహెచ్ఎంసీ
అదనపు పోలీసు సూపరింటెండెంట్ (విజిలెన్స్), జీహెచ్ఎంసీ
అదనపు కమిషనర్ (ఆరోగ్యం పారిశుధ్యం), జీహెచ్ఎంసీ
అదనపు కమిషనర్ (యూసీడీ ఁ ఎస్టేట్స్), జీహెచ్ఎంసీ
చీఫ్ సిటీ ప్లానర్, జీహెచ్ఎంసీ
చీఫ్ ఇంజనీర్, జీహెచ్ఎంసీ
డైరెక్టర్ (యూబీడీ), జీహెచ్ఎంసీ
సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్), జీహెచ్ఎంసీ
చీఫ్ వెటర్నరీ ఆఫీసర్, జీహెచ్ఎంసీ
అదనపు చీఫ్ సిటీ ప్లానర్లు, జీహెచ్ఎంసీ
చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్, జీహెచ్ఎంసీ
భూసేకరణ విభాగం, జీహెచ్ఎంసీ
జాయింట్ కమిషనర్ (రెవెన్యూ), జీహెచ్ఎంసీ
ఎస్టేట్ ఆఫీసర్, జీహెచ్ఎంసీ
పర్సనల్ ఆఫీసర్, జీహెచ్ఎంసీ

జోన్ల వారీగా స్వీకరించిన ఫిర్యాదులు:
శంషాబాద్ జోన్: 06
రాజేంద్రనగర్ జోన్: 03
చార్మినార్ జోన్: 04
గోల్కొండ జోన్: 0
ఖైరతాబాద్ జోన్: 02
సికింద్రాబాద్ జోన్: 09
ప్రధాన కార్యాలయం: 30
మొత్తం స్వీకరించిన ఫిర్యాదులు: 54

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

నిధుల ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలి: సర్పంచ్ కలం కల్పన.



రామానుజవరం గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగం జరిగిందంటూ చేస్తున్న ఆరోపణలపై, శ్రీ సమ్మక్క సారలమ్మ గిరిజన ఇసుక సొసైటీపై వస్తున్న ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరపాలని సర్పంచ్ కలం కల్పన, సొసైటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.పంచాయతీ నిధుల వినియోగం నిబంధనల ప్రకారమే జరుగుతోందని, సమావేశాల్లో తీర్మానాలు చేసిన అనంతరం బిల్లుల ప్రక్రియ కొనసాగుతుందని సర్పంచ్ కల్పన తెలిపారు. నిధుల వినియోగంపై అనుమానాలుంటే ఆధారాలతో అధికారులకు ఫిర్యాదు చేయాలని, వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం సరికాదన్నారు.అలాగే, గిరిజనులకు ఉపాధి కల్పిస్తున్న శ్రీ సమ్మక్క సారలమ్మ గిరిజన ఇసుక సొసైటీ సభ్యుల పేర్లతో, వారి ప్రమేయం లేకుండా ఫిర్యాదులు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపి నిజానిజాలు తేల్చాలని, ఆరోపణలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరినట్లు పేర్కొన్నారు.

నిరుపేద కుటుంబాలకు అండగా డ్వాక్రా మహిళలు.

ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని గోపాలరావుపేట గ్రామానికి చెందిన డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు చాటి చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, తోగ్గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గోపాలరావుపేట గ్రామంలో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న నిరుపేద కుటుంబాలను గుర్తించిన మహిళా సంఘాల



సభ్యులు వారికి చేయూతనివ్వాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా సంఘాల సభ్యులు తమ సొంత విరాళాలను సమకూర్చుకుని నిత్యావసర సరుకుల కిట్లను సిద్ధం చేసి పేద కుటుంబాలకు అందజేశారు. కందిపప్పు, వంట నూనె, ఉప్పు, కారం, చక్కెర తదితర నిత్యావసర వస్తువులను పంపిణీ చేసి తమ ఉదారతను చాటుకున్నారు.ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు మాట్లాడుతూ, పేద కుటుంబాలకు చిన్నపాటి సహాయం అందించినా వారి కష్టాల్లో కొంత ఉపశమనం కలిగించినట్లవుతుందని తెలిపారు. మహిళలు పొదుపు, ఆర్థిక స్వావలంబనకే పరిమితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గోపాలరావుపేట గ్రామానికి చెందిన డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం విక్రయించండి : ఏవో వెంకటేశ్వర్లు.

- క్వింటాకు రూ.500 బోనస్.. రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

వానాకాలం 2026లో వరి సాగు చేసిన రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరలకు విక్రయించి నష్టపోవద్దని పినపాక మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు సూచించారు. రైతులు ధాన్యం పూర్తిగా పక్వానికి వచ్చిన తర్వాతే కోతలు చేపట్టి, ప్రభుత్వం



నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని సిద్ధం చేసుకోవాలని కోరారు.ధాన్యంలో తేమశాతం 17 శాతానికి మించకుండా బాగా ఆరబెట్టి, ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. ప్రభుత్వం గుర్తించిన ఏడు సన్న ధాన్యం రకాలకు క్వింటాకు రూ.2,461 మద్దతు ధరతో పాటు అదనంగా రూ.500 బోనస్ అందించనున్నట్లు తెలిపారు. అలాగే దొడ్డు ధాన్యానికి క్వింటాకు రూ.2,441 మద్దతు ధర లభిస్తుందని పేర్కొన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర, బోనస్ ప్రయోజనాలను రైతులు పూర్తిస్థాయిలో పొందాలని సూచించారు. ఎవరైనా వ్యాపారులు లేదా దళారులు తక్కువ ధరలకు ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తే వెంటనే పినపాక తహసీల్దార్, మండల వ్యవసాయ అధికారి లేదా జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని కోరారు.రైతులు దళారుల చేతిలో నష్టపోకుండా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని తమ పంటకు గిట్టుబాటు ధర పొందాలని మండల వ్యవసాయ అధికారి రైతులను కోరారు.

నీటి వృథాపై జలమండలి కొరడా.. ప్యారడైజ్ హోటల్‌కు రూ.20 వేల జరిమానా



హైదరాబాద్ అక్టోబర్ 26 జన తెలంగాణ

తాగునీటిని దుర్వినియోగం చేసినందుకు హోటల్ ప్యారడైజ్ యాజమాన్యానికి జలమండలి రూ.20 వేల జరిమానా విధించింది.

ఖైరతాబాద్ జోన్ పరిధిలోని డివిజన్-16 అధికారులు నిర్వహించిన తనిఖీల్లో హోటల్ ప్యారడైజ్‌లో (జూచీ నంబర్: 612182839) నీటి దుర్వినియోగాన్ని గుర్తించారు. దీంతో రూ.20 వేల జరిమానా విధించడంతో పాటు భవిష్యత్తులో నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని యాజమాన్యానికి సూచించారు.

నీటి దుర్వినియోగానికి పాల్పడితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని జలమండలి అధికారులు హెచ్చరించారు.

'ఓట్ బచావో -- దేశ్ బచావో' మెగా నేషనల్ ర్యాలీ విజయవంతానికి టీపీసీసీ సమన్వయ కమిటీ ఏర్పాటు

ఐదుగురు ప్రజాప్రతినిధులకు బాధ్యతలు అప్పగించిన టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్ అక్టోబర్ 26 జన తెలంగాణ

న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో నవంబర్ 1, 2026న నిర్వహించనున్న 'ఓట్ బచావో -- దేశ్ బచావో' మెగా నేషనల్ ర్యాలీ కోసం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్ ఐదుగురు సభ్యులతో కూడిన సమన్వయ కమిటీని నియమించారు.

ఈ జాతీయ ర్యాలీకి తెలంగాణ నుంచి హాజరయ్యే నాయకులకు ప్రయాణం, వసతి, ఇతర అవసరమైన సౌకర్యాల కల్పనతో పాటు సంబంధిత ఏర్పాట్లను సమర్థవంతంగా సమన్వయం చేయడం ఈ కమిటీ ప్రధాన బాధ్యత.

మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, వాకిటి శ్రీహరి ముదిరాజ్ లు, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, పి. బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డిలను మహేష్ కుమార్ నియమించారు.

జాతీయ స్థాయిలో నిర్వహించనున్న ఈ ర్యాలీకి సంబంధించి తెలంగాణ నుంచి పాల్గొనే నాయకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయడం, ప్రయాణం వసతి అంశాల్లో సమన్వయంతో వ్యవహరించడం కోసం కమిటీ సభ్యులకు బాధ్యతలు అప్పగించారు.

తుఫాను ప్రభావంపై టీజీఎస్‌పీడీసీఎల్ అప్రమత్తం

అత్యవసర మరమ్మతులకు సిబ్బంది, సామగ్రి సిద్ధం -- సీఎండీ జితేశ్ వి. పాటిల్, ఐఏఎస్



హైదరాబాద్, అక్టోబర్ 26, జన తెలంగాణ

తుఫాను ప్రభావంతో ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు భారీ వర్షాలు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్న నేపథ్యంలో టీజీఎస్‌పీడీసీఎల్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సీఎండీ శ్రీ జితేశ్ వి. పాటిల్, ఐఏఎస్ ఆదేశించారు. తుఫాను ప్రభావాన్ని తక్కువగా అంచనా వేయకుండా, అత్యవసర విధులకు అందుబాటులో ఉండాలని సూచించారు.

విద్యుత్ అంతరాయాలను వెంటనే పరిష్కరించేందుకు సిబ్బంది, వాహనాలు, మరమ్మతు సామగ్రిని సిద్ధంగా ఉంచాలని, సర్కిల్, డివిజన్ స్థాయిలో కంట్రోల్ రూమ్‌లను అప్రమత్తంగా ఉంచి క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో వేగంతో పాటు భద్రతా ప్రమాణాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.

తెగిపడిన విద్యుత్ తీగలను తాకవద్దని, వాటికి దూరంగా ఉండి వెంటనే విద్యుత్ శాఖకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ అంతరాయాలపై ఫిర్యాదుల కోసం 1912 టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

మాచర్లలో ఉపాధ్యాయ ఓటర్ల నమోదుకు ప్రత్యేక క్యాంపెయిన్

మాచర్ల ఎమ్మార్వో బి. కిరణ్ కుమార్



కృష్ణా-గుంటూరు ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి డి నోవో ఓటర్ల జాబితా తయారీలో భాగంగా, కొత్త ఓటర్ల నమోదు కోసం మాచర్ల పట్టణంలో ఈరోజు ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కృష్ణా-గుంటూరు ఉపాధ్యాయ నియోజకవర్గ ఈ ఆర్ ఓ మరియు డి.ఆర్.ఓ గుంటూరు మరియు జిల్లా రెవెన్యూ అధికారి, పల్నాడు వారు జారీ చేసిన ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు.ఇందులో భాగంగా మాచర్ల పట్టణంలోని చైతన్య స్కూల్, నారాయణ స్కూల్ లలో, అలాగే మాచర్ల రూరల్ పరిధిలో తహసీల్దార్, మాచర్ల వారు మరియు మండల విద్యాశాఖాధికారి, మాచర్ల వారి ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అర్హులైన ఉపాధ్యాయులు తమ ఓటును నమోదు చేసుకునే విధానం, కావాల్సిన పత్రాలు, గడువు తేదీలపై అవగాహన కల్పించారు. అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఓటరుగా నమోదు చేసుకోవాలని అధికారులు కోరారు.

జూబ్లీహిల్స్ కేబీఆర్ పార్క్ వద్ద ఫ్రీ లెఫ్ట్ పనుల పురోగతిపై టీజీఎస్‌పీడీసీఎల్,

జీహెచ్ఎంసీ అధికారుల సంయుక్త తనిఖీ

హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్క్ పరిసర ప్రాంతాల్లో చేపడుతున్న ఫ్రీ లెఫ్ట్ అభివృద్ధి

హైదరాబాద్ అక్టోబర్ 26 జన తెలంగాణ



పనుల పురోగతిని టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ జితేశ్ వి. పాటిల్, ఐఏఎస్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ఐటీ) వి. శివాజీ గారితో కలిసి సోమవారం ఉదయం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా అగ్ర సేన్ జంక్షన్, సీవీఆర్ న్యూస్--ఫిలింనగర్ జంక్షన్, జర్నలిస్టు కాలనీ, రోడ్ నంబర్ 36, రోడ్ నంబర్ 45, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ తదితర ప్రాంతాలను సందర్శించి, ఫ్రీ లెఫ్ట్ పనుల పురోగతిని సమీక్షించారు. పనుల అమలులో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ సంతోష్ నాయక్ తో పాటు జీహెచ్ఎంసీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ సంయుక్త తనిఖీ నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో పనుల వేగవంతానికి అవసరమైన చర్యలపై చర్చించారు.

ఫ్రీ లెఫ్ట్ పనులకు ఆటంకంగా ఉన్న విద్యుత్ స్తంభాల మార్పిడి, తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎండీ సంబంధిత అధికారులను ఆదేశించారు. టీజీఎస్‌పీడీసీఎల్, జీహెచ్ఎంసీ అధికారులు పరస్పర సమన్వయంతో పెండింగ్ సమస్యలను పరిష్కరించి, పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

జంక్షన్ల వద్ద ట్రాఫిక్ రాకపోకలు సజావుగా సాగేందుకు, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎండీ సూచించారు.

ఈ సంయుక్త తనిఖీలో మాస్టర్ ప్లాన్ చీఫ్ ఇంజనీర్ (సీఈ) లీలావతి, మాస్టర్ ప్లాన్ డీఈ రామ్మూర్తి, బంజారాహిల్స్ ఎస్ఈ సుచేంద్రనాథ్, బంజారాహిల్స్ డీఈ హనుమంత్ రెడ్డి, మాస్టర్ ప్లాన్ ఏడీఈ సతీష్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ క్రీడా వేదికలపై భారత మహిళా క్రీడాకారిణుల విజయాలు దేశానికి గర్వకారణం

కోనేరు హంపి, పీవీ సింధుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అభినందనలు

హైదరాబాద్ అక్టోబర్ 26 జన తెలంగాణ

అంతర్జాతీయ క్రీడా వేదికలపై భారత మహిళా క్రీడాకారిణులు సాధిస్తున్న అద్భుత విజయాలు దేశానికి గర్వకారణమని రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మహిళల యూరోపియన్ చెస్ క్లబ్ కప్‌లో వ్యక్తిగత విభాగంలో స్వర్ణ పతకం సాధించిన ప్రముఖ చెస్ క్రీడాకారిణి కోనేరు హంపి, ఫ్రెంచ్ ఓపెన్‌లో రన్నరప్‌గా నిలిచిన బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధుకు మంత్రి 'ఎక్స్' వేదికగా హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

ఏళ్ల తరబడి కఠోర శ్రమ, త్యాగం, పట్టుదలతోనే ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయని మంత్రి పేర్కొన్నారు. కోనేరు హంపి, పీవీ సింధు తమ అద్భుత ప్రదర్శనలతో దేశ గౌరవాన్ని మరింత పెంచారని కొనియాడారు. వారి విజయాలు దేశంలోని ఎందరో యువతులకు స్ఫూర్తినిస్తూ, పెద్ద కలలు కనడానికి, తమ సామర్థ్యంపై నమ్మకంతో ముందుకు సాగడానికి ధైర్యాన్నిస్తున్నాయని అన్నారు. భవిష్యత్తులోనూ వీరిద్దరూ మరెన్నో విజయాలు సాధించి భారత ప్రజలకు గర్వకారణంగా నిలవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు.

దేశంలోనే అతి పెద్ద నేరస్థుడు జజుజ జ్ఞానేష్ కీమార్

అవినాష్ పాండే, ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ,తెలంగాణ అబ్జర్వర్

హైదరాబాద్ అక్టోబర్ 26 జన తెలంగాణ

దేశంలోనే అతి పెద్ద నేరస్థుడు జజుజ జ్ఞానేష్ కీమార్ అని అన్నారు
జజుజ జ్ఞానేష్ కుమార్ ను పదవీ నుండి తొలగించాలనీ
జ్ఞానేష్ కుమార్ పై విచారణ జరగాలని డిమాండ్ చేస్తూ జజెజ (కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ) నిర్ణయం తీసుకుంది
దేశంలో లౌకికవాదం పై దాడి జరుగుతుందనీ
లౌకికవాదం హత్యకు గురవుతుందనీ
ప్రజల అధికారాలు లాక్కుంటున్నారు
ముగ్గురు ఎన్నికల కమీషన్ అధికారులు ఉండగా ఒక్క జ్ఞానేష్ కుమార్ భిన్నంగా నిర్ణయాలు తీసుకున్నారు
ఫార్మ్ 7 ను మిగిలిన అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారన్నారు
దురుద్దేశంతోనే ఫార్మ్ 7 ని వాడుతున్నారు
ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారు
లౌకికవాదం కాపాడుకోవాలనీ
కొన్ని నెలలుగా రాహుల్ గాంధీ నిరసనలు చేస్తున్నారు
ూఅతీ, జ్ఞానేష్ కుమార్ పై కాంగ్రెస్ చేస్తున్న పోరాటం కేవలం ప్రారంభం మాత్రమే అని తెలిపారు
ఢిల్లీ రాం లీలా మైదానంలో లో భారీ సభ కాంగ్రెస్ ఇండియా కూటమి ఏర్పాటు చేసింది
లద్దాక్ నుండి అండమాన్ నికోబార్ వరకు నేతలు భాగస్వామ్యం కానున్నారు
ూఅ= పై మాత్రమే మన పోరాటం కాదు..., లౌకికవాదం ఖునీ చేస్తున్న వారిపై మన పోరాటం అన్నారు
మోదీ తీరు తానా షాహీని తలపిస్తోంది
ూఅతీ తో ఓట్ల తొలగింపు జరుగుతుంది ని రాహుల్ గళం విప్పారన్నారు
మహారాష్ట్ర, హర్యానా మధ్యప్రదేశ్ ఎన్నికల్లో ఆధారాల ను బయట పెట్టారు
ఎన్నికల కమిషన్ విచారణ చెయ్యాలని డిమాండ్ చేశారు
ఎన్నికల కమీషన్ నుండి నివేదిక కోరినా ఇప్పటి వరకు సమాధానం లేదు
హర్యానా మద్య ప్రదేశ్ ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్ర లో డిజిటల్ రికార్డ్ అడిగామనీ పేర్కొన్నారు
ఎన్నికల అధికారులు ఎలాంటి రికార్డ్ ఇవ్వబోము అని చెప్పారు
బిజెపి మొద్దు నిద్రపోతుంది
ప్రధాని మోదీ మౌనం వహిస్తున్నారనీ
మా పోరాటం, మా వినతుల పై కేంద్రం నుజేడీ ఎలాంటి సమాధానం ఇప్పటి వరకు లేదు
దేశ యువత భవిష్యత్తు బిజెపి ఆగం చేసిందనీ ధ్వజమెత్తారు
ఒక్క కాంపిటేటివ్ పరీక్ష సజావుగా జరగలేదనీ
జ్ఞానేష్ కుమార్ పౌరుల ఓట్ దొంగలిస్తున్నారనీ
దేశం లో ప్రతి పౌరుడికి జవజ జ్ఞానేష్ కుమార్ దొంగతనం గురించి తెలియాలన్నారు
ఓట్ బచావ్ దేశ్ బచావ్ నినాదంతో ఢిల్లీ లోని రామ్ లీల మైదానం లో ఉద్యమిద్దాం
తెలంగాణ నుండే అధిక జన సమీకరణ జరగాలన్నారు

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం అక్టోబర్ 27, 2026

ఆశ్వీజ మాసం గోదావరి నది హారతి చాలా విశేషమైనది

•భద్రాద్రి పురోహితుల సంఘం అధ్యక్షులు రామవజ్జల రవికుమార్

ఆశ్వీజ మాసం చాలా విశేషమైన రోజున భక్తుల కోలహాలం జై జై ధ్వనాలతో భద్రాచలం గోదావరి మాత నదిహారతి పురోహితుల మంత్రోచ్ఛారణలతో అంగరంగ వైభవంగా జరిగిందని పురోహితులు రామవజ్జల రవికుమార్ అన్నారు.

ఆదివారం నాడు శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలో గోదావరి కరకట్ట ప్రాంతంలోని ఆంజనేయస్వామి గుడి ఆవరణలో నిర్వహించిన నదీహారతి కార్యక్రమములో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న ప్రదేశంలోని గోదావరి తీరంలో ఆదివారం లోక కళ్యాణార్థం గోదావరి మాత, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి శుభాశీస్సులతో ఆశ్వీజ మాసం దేవి శరన్నవరాత్రులు పూర్తిచేసుకుని పూర్ణిమ ఘడియల సమయంలో గోదావరి మాతకు, శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి, పున్నమి రాత్రి సందర్భంగా చంద్ర భగవానునికి లోక కళ్యాణార్థం ఉభయ తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని కాంక్షిస్తూ చంద్ర భగవానుని హారతులు సమర్పించడం వలన ప్రజలకు ఆయురారోగ్య ఐశ్వర్య అభివృద్ధి





జరుగుతుందని, గోదావరి హారతి వల్ల ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన భక్తులకు తెలిపిన అనంతరం భక్తి గీతాలతో భక్తుల జై శ్రీరామాయ నమః అని శ్రీరామ స్మరణతో గోదావరి నదికి గోదావరి హారతి నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, దేశ విదేశాల నుండి వచ్చే భక్తులు నదిహారతి కార్యక్రమంలో పాల్గొని పునీతులు అవుతున్నారని అన్నారు.

అనంతరం పురోహితులు గోదావరి హారతి విశేషాలను ముందుగా వినిపించి, గణపతి పూజ చేసి, పూజా ద్రవ్యాలతో గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేశారని, పురోహితులు

శ్రీరామ అష్టోత్తరం పటిస్తుండగా ఓం శ్రీ రామాయ నమః అంటూ108 సార్లు భక్తులచే శ్రీరామ నామ భజన అనంతరం ముందుగా సీతారామచంద్రస్వామి వారికి హారతి ఇచ్చిన అనంతరం గోదావరి నదికి హారతులు సమర్పించడం జరిగిందని, లోక కళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహాత్కార్యంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, రామాను గ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందాలని ఆయన అన్నారు

అనంతరం శాంతి మంత్ర పఠనం జరిపి, పి ఎస్ ఎన్ రెడ్డి, కావ్య దంపతులు ఆధ్వర్యంలో ప్రసాదం భక్తులకు పంపిణీ చేయడం జరిగిందని, నదిహారతి కార్యక్రమానికి పూజా సామాగ్రి భద్రాచలం పురోహిత సంఘం తరపున అందించారని ఆయన అన్నారు.

అంతకుముందు చిన్నారి కీర్తన చేసిన నృత్యాన్ని భక్తులు తిలకించారు.ఈ కార్యక్రమంలో పురోహితులు రామా వజ్జలరవికుమార్ శర్మ, రామాచార్యులు, చంద్రశేఖర్ శర్మ, తేజ శర్మ, శివ, తిరుపతిరావు, పి ఎస్ ఎన్ రెడ్డి మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు నియోజకవర్గ తెలంగాణ వార్డు మెంబర్స్ ఫోరం

మహిళా విభాగం అధ్యక్షురాలిగా నారోజు గౌతమి

•నల్గొండ జిల్లా బాధ్యతలు అప్పగిస్తూ నియామక ఉత్తర్వులు జారీ

తెలంగాణ వార్డు మెంబర్స్ ఫోరం మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలిగా నారోజు గౌతమి నియమితులయ్యారు.ఈ మేరకు తెలంగాణ వార్డు మెంబర్స్ ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి రాష్ట్ర కో-ఆర్డినేటర్ పొగుల నాగార్జున రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. 2026 అక్టోబర్ 25వ తేదీన ఈ నియామక పత్రాన్ని అధికారికంగా అందజేశారు.

నల్గొండ జిల్లా పరిధిలోని మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళా విభాగం అధ్యక్షురాలిగా గౌతమికి బాధ్యతలు అప్పగించారు.



నియోజకవర్గ పరిధిలోని వార్డు సభ్యులను సంఘటితం చేయడంతో పాటు సంస్థను మరింత బలోపేతం చేయడం వార్డు సభ్యుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం వారి హక్కులు మరియు సంక్షేమం కోసం కృషి చేయడం వంటి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని నియామక పత్రంలో పేర్కొన్నారు.

తనకు అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు కృషి చేస్తారని తెలంగాణ వార్డు మెంబర్స్ ఫోరం నాయకత్వం విశ్వాసం వ్యక్తం చేసింది.ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది.మునుగోడు నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలిగా నియమితులైన నారోజు గౌతమికి పలువురు శు భాకాంక్షలు తెలియజేస్తున్నారు. మహిళా వార్డు సభ్యుల సమస్యల పరిష్కారానికి వారి హక్కుల పరిరక్షణకు ఆమె కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలి.

•శాఖల వారీగా బ్యాక్ లాక్ వేకెన్సీల నివేదికను వెంటనే సమర్పించాలి.

•జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్.

సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు రెవెన్యూ కె అనిల్ కుమార్, ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు హౌసింగ్ పిడి పురుషోత్తం, డిఆర్ఓ నాగలక్ష్మి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, సంబంధిత అన్ని విభాగాల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు,

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజావాణి కార్యక్రమంలో తీసుకున్న దరఖాస్తులను పరిశీలించి వేగంగా పరిష్కరించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని విభాగాలకు సంబంధించి బ్యాక్లాగ్ వేకెన్సీ ల వివరాలను తక్షణమే నివేదికను అందించాలని, సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఎల్ ని నో కారణంగా జిల్లా వ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సంబంధిత





అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని, వసతి గృహాల నిర్వహణ, కార్యాలయ విధుల ముఖచిత్రం హాజరు, శాఖల పరిధిలో పెండింగ్లో ఉన్న అన్ని పనులను తక్షణమే పూర్తి చేయాలని సూచించారు.

సోమవారం వివిధ మండలాల నుండి జిల్లా,డివిజన్, మండలాల వారీగా మొత్తం (134)దరఖాస్తులు వచ్చాయి,

నెల్లికుదురు మండలం మునిగలవీడు గ్రామానికి చెందిన ఇసంపెల్లి రమేష్ తాను ఒంటరిగా ఉంటూ పూరి గుడిసెలో నివసిస్తున్నానని తనకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని కోరారు.

సీరోలు మండలం మన్యగూడెం తాల్య తండకు చెందిన భీమా ఎన్నో ఏళ్లుగా తాము సాగుచేసుకుంటున్న భూమి వేరే ఇతర వ్యక్తులపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని విచారణ చేసి మా యొక్క భూమిని మా పేరుపై రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వగలరని కోరారు.

తెలంగాణ రాష్ట్ర దళిత బందు సాధన సమితి దళితబందు బాధితులు తమ ఎకౌంట్లలో రెండో విడత దళితబందు డబ్బులు 2 లక్షల రూపాయలను జమచేయాలని కోరారు.

డోర్నకల్ మండలం గుర్రాల కుంట గ్రామానికి చెందిన ఇస్లావత్ మాన్ సింగ్ తమకు పూర్వీకుల నుండి సంక్రమించిన భూమిని అధికారులు వేరేవారికి పట్టా చేస్తారని చెపుతున్నారని పట్టాపాసు పుస్తకాల ప్రకారం తమకు ఉన్న భూమిని వేరే ఇతర వ్యక్తులకు పట్టా చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో న్యాయ సేవ సంస్థ ప్రతినిధి, అన్ని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరిండెంట్లు, పరిపాలన అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ప్రభుత్వం అందించాలి

- మాజీఖ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పంతం సురేందర్

పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో దంతాలపల్లి మండల జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు అందించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పంతం సురేందర్ ఆధ్వర్యంలో తాసిల్దార్ సునీల్ కుమార్ రెడ్డి, మరియు ఎంపీడీవోకు వినతిపత్రాన్ని



అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి జర్నలిస్టులకు ఇచ్చిన మాట ప్రకారం ఇండ్ల స్థలాలు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అందజేయాలని ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలు జర్నలిజం లోనే జీవితాన్ని కొనసాగిస్తున్నారు, అలాంటి కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని అన్నారు అక్రిడేషన్లు ఇచ్చి కాలం గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ ఇండ్ల స్థలాలు ఇవ్వకపోవడం బాధాకరమని ప్రభుత్వం స్పందించి వెంటనే ప్రతి జర్నలిస్టుకు తప్పనిసరిగా ఇండ్ల స్థలం ఇల్లు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో తీయజేయు జిల్లా నాయకులు పంతం విజయేందర్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి మిడతపల్లి సురేందర్, తొర్రూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి జల్ల శ్రీనివాస్, డివిజన్ కోశాధికారి కాయితోజు శ్రీనివాస చారి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



సోమవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాయిశ్రీజ మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి ప్రపంచానికి పరమ పవిత్రమైన రామాయణాన్ని వరంగా అందించిన ఆదికవి అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమములో వసతి గృహ సంక్షేమ అధికారులు, జిల్లా అధికారులు, xణూజ కార్యాలయ సిబ్బంది, మరియు జిల్లాలోని బోయ సంఘాల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

గ్రామకంఠం కాదు.. పట్టా భూములే!

మహేశ్వరం పేరేడు 1, 2 భూములు పట్టా భూములే!

గ్రామకంఠం కాదు.. ప్రభుత్వ భూమి కాదు.. దేవాలయ భూమి కూడా కాదు పట్టా భూమి

కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకి ఈశ్వర్ చేసిన ఆరోపణలు అవాస్తవం

సర్పంచ్ నవీన్, కర్రోళ్ల చంద్రయ్య

పేరేడు 1,2 లో ఉన్న భూమి 60 కోట్లు అనేది ఒక బోగస్!

మహేశ్వరం పరిధిలోని పేరేడు 1, 2లో ఉన్న 4.06 గుంటల భూమి గ్రామకంఠం, ప్రభుత్వ భూమి కాదని, అది పట్టా భూమి అని గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య స్పష్టం చేశారు. ఈ భూమికి సంబంధించి 1950 నుంచి ఉన్న పత్రాలు, గతంలో జరిగిన ఒప్పందాలు, న్యాయస్థానంలో జరిగిన విచారణ వివరాలను వారు ప్రస్తావించారు. భూమిపై వాస్తవాలను నిర్ధారించేందుకు రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించాలని కోరారు.

1950 నుంచి పట్టా భూమిగానే నమోదు!

గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ మాట్లాడుతూ.. పేరేడు 1, 2లోని భూమి పట్టా భూమి అని, గ్రామకంఠం లేదా ప్రభుత్వ భూమి కాదని తెలిపారు. అప్పటి దేవాలయ కమిటీతో కుదిరిన ఒప్పందం ప్రకారమే భూమికి సంబంధించిన అమ్మకాలు, కొనుగోళ్లు జరిగాయని పేర్కొన్నారు. ఈ భూమిపై సర్వే నిర్వహించాలని కోరుతూ పది రోజుల క్రితమే మహేశ్వరం తహశీల్దార్కు వినతిపత్రం సమర్పించినట్లు వెల్లడించారు. ఇదే లేఅవుట్లో 2004లో తన భార్య పేరుతో ప్లాటు కొనుగోలు చేసినట్లు తెలిపారు.

1991లో లేఅవుట్.. 1998లో కోర్టు తీర్పు

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య మాట్లాడుతూ.. పేరేడు 1, 2లోని భూమి 1950 నుంచి పట్టా భూమిగానే పత్రాల్లో నమోదై ఉందని పేర్కొన్నారు. 1991లో -సయ్యద్ హస్నోద్దిన్ ఆధ్వర్యంలో లేఅవుట్ ఏర్పాటు చేసినట్లు, అదే ఏడాది గ్రామపంచాయతీ నుంచి ఎన్వోసీ వచ్చినట్లు తెలిపారు.1992లో లేఅవుట్కు సంబంధించి కోర్టులో కేసు నమోదైందని, 1998లో ఇబ్రహీంపట్నం కోర్టులో తమ వాదనకు అనుకూలంగా తీర్పు వచ్చిందని చెప్పారు.దేవాలయ భూమి అని నిరూపించేందుకు సరైన ఆధారాలు లేవని కోర్టు ఆదేశాల్లో పేర్కొన్నట్లు వివరించారు. పేరేడు 1,2 కి సంబంధించి సయ్యద్ సాదత్, సల్మాన్ షేరిఫ్, అఫ్సన్ పట్టదారులుగా ఉన్నారు.

దేవస్థానం కమిటీతో ఒప్పందం

2002లో శివగంగా రాజరాజేశ్వరి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో లేఅవుట్లో ప్లాట్ల అమ్మకాలు, కొనుగోళ్లకు సంబంధించి ఒప్పందం జరిగినట్లు చంద్రయ్య తెలిపారు. అప్పటి సర్పంచ్ కూన యాదయ్య, దేవస్థానం కమిటీ



చైర్మన్ కాకి ఈశ్వర్ ఈ స్థలం గ్రామకంఠం, దేవాలయ భూమి కాదనే విషయంపై ఒప్పంద పత్రం ఇచ్చినట్లు పేర్కొన్నారు. పేరేడు 1, 2 భూములకు సంబంధించి టెనెంట్దారులుగా దోమ ఎల్లారెడ్డి మరియు బజార్ (చాకలి) జంగయ్య పేరు ఉందని, 38-ఈ పత్రం కూడా ఆయన పేరుతో ఉందని తెలిపారు. 1996లో జంగయ్య తన టెనెన్సీ హక్కులను అసునుద్దిన్కు సరెండర్ చేసినట్లు వివరించారు.

72 మంది పట్టాదారులు ఉన్నారని వెల్లడి

ఈ లేఅవుట్లో ప్రస్తుతం 72 మంది పట్టాదారులు ఉన్నారని, తాను 2003లో ప్లాట్లు కొనుగోలు చేసినట్లు చంద్రయ్య తెలిపారు.అప్పటి మార్కెట్ విలువ ప్రకారమే ప్లాట్ల కొనుగోళ్లు జరిగాయని, తక్కువ ధరలకు భూములు కొనుగోలు చేశారనే ఆరోపణలు అవాస్తవమని అన్నారు.72 మంది ప్లాట్లు కొన్న పట్టదారులు విలేకరుల సమావేశంలో తమ సమస్యలను వెల్లడించారు. అలాగే 2013లో రఘునందన్ రావు తహశీల్దార్ ఆర్డర్ ఇచ్చిన విషయాన్ని కూడా ప్రస్తావించారు.

అన్ని ఆధారాలతో బహిరంగ చర్చకు సిద్ధం మీరు సిద్ధమా చంద్రయ్య

మేము అన్ని ఆధారాలతో ఎప్పుడైనా ఎక్కడికైనా బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నాం మాపై ఆరోపణలు చేసిన వారు కూడా వారి వద్ద ఉన్న ఆధారాలతో చర్చకు వస్తారా అని చంద్రయ్య సవాల్ విసిరారు.

ఎలాంటి ఆధారాలు లేకుండా పార్టీ అధికారంలో ఉందని తప్పుడు ఆరోపణలు చేస్తే సహించమని కర్రోళ్ల చంద్రయ్య హెచ్చరించారు. ప్లాట్లు కొనుగోలు చేసిన వారిని భయభ్రాంతులకు గురి చేయడానికి రాజకీయంగా నన్ను దెబ్బతీయాలని కుట్ర చేస్తున్నారని చంద్రయ్య ఆరోపించారు. ఎదుటివారి లాగా దిగజారి లేమని నీతి నిజాయితీగా క్రమశిక్షణగా ప్రజలకు సేవ చేసుకుంటూ ఉన్నామని చంద్రయ్య అన్నారు.

అధికారుల సర్వేతో వాస్తవాలు వెలుగులోకి రావాలి

పేరేడు 1, 2 భూములపై స్థానికంగా రాజకీయ కారణాలతో తప్పుడు ఆరోపణలు, అసత్య ప్రచారాలు జరుగుతున్నాయని చంద్రయ్య విమర్శించారు.భూమికి సంబంధించిన పాత పత్రాలు, రెవెన్యూ రికార్డులు, కోర్టు ఉత్తర్వులు, ఒప్పంద పత్రాలను పరిశీలించి అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరారు. భూమి స్వరూపం, హక్కులపై నెలకొన్న వివాదానికి అధికారిక రికార్డుల పరిశీలనతో తెరపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇసాక్ రెడ్డి, అజాంఅలీ,పాండు రంగయ్య,వెంకటేశ్వర్లు,శ్రీహరి, శంకర్,యాదయ్య,కానాపురం సాగర్,ఒగ్గు మల్లేష్, చాకలి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పొలంలోకి వెళ్లే దారికి కంచె.. ఇబ్బందులు పడుతున్నాం



ప్రజావాణిలో కలెక్టర్కు ఫిర్యాదు చేసిన బాధితుడు

పొలంలోకి వెళ్లే దారిలో కంచె వేయడంతో పాటు రాళ్లతో గోడ నిర్మించి తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మల్యాల మండలం మానాల గ్రామానికి చెందిన బల్మూరి విద్యాసాగర్ రావు సోమవారం జగిత్యాల కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ.. తమ సోదరుల మధ్య గతంలోనే భూ పంపకాలు జరిగాయని, తనకు చెందిన మూడు ఎకరాల పొలంలోకి వెళ్లేందుకు 15 అడుగుల వెడల్పుతో దారి ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే బల్మూరి వెంకట్, రాహుల్లు



పొలంలోకి వెళ్లకుండా దారికి అడ్డంగా కంచె వేయడమే కాకుండా, రాళ్లతో గోడను నిర్మించారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ విషయంపై గ్రామపంచాయతీతో పాటు పోలీస్స్టేషన్లో పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అంతేకాకుండా ఇతరుల ద్వారా బెదిరింపులకు గురిచేస్తున్నారని వాపోయారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ సైతం తమను ఏమీ చేయలేరని వారు అంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి, తమ పొలంలోకి వెళ్లేందుకు ఉన్న దారిని పునరుద్ధరించి, న్యాయం చేయాలని బల్మూరి విద్యాసాగర్ రావు కోరారు.

దేవరకొండ 15వ వార్డులో డ్రైనేజీ లీకేజీతో ప్రజల అవస్థలు

అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం

మూడు నెలలుగా మురుగు కష్టాలు మున్సిపల్ అధికారులకు కనిపించని సమస్య

దేవరకొండ: పట్టణంలోని 15వ వార్డులో డ్రైనేజీ సమస్యతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉర్దూ మీడియం పాఠశాల ముందు ఉన్న అండర్గ్రౌండ్ డ్రైనేజీ లీకేజీ కావడంతో మురుగునీరు రోడ్డుపైకి చేరి నిలిచిపోతోంది. దీంతో పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్ర వాతావరణం నెలకొంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత మూడు నెలలుగా ఈ సమస్యను మున్సిపల్ అధికారుల దృష్టికి, కౌన్సిలర్కు తీసుకెళ్లినా పరిష్కారం లభించడం లేదని స్థానికులు వాపోతున్నారు. కౌన్సిలర్ ఇంటి సమీపంలోనే ఈ పరిస్థితి నెలకొన్నప్పటికీ సమస్యను పరిష్కరించకపోవడం బాధాకరమని వారు పేర్కొంటున్నారుఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి డ్రైనేజీ లీకేజీని అరికట్టి మురుగునీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు





RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సీతమ్మ పాత్ర అని చెప్పగానే... ఏమీ ఆలోచించలేదు: సాయి పల్లవి



'రామాయణ'లో సీతమ్మ పాత్రలో నటించడం తనకెంతో ప్రత్యేకమైన అనుభవమని హీరోయిన్ సాయిపల్లవి చెప్పారు. సినిమా ప్రచారంలో భాగంగా రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవి 'కౌన్ బనేగా కరోడ్‌పతి 18' కార్యక్రమానికి అతిథులుగా హాజరయ్యారు. ఈ సినిమాలో అవకాశం రావడం ఎలా అనిపించిందనే ప్రశ్నకు సమాధానమిచ్చారు.సాయిపల్లవి మాట్లాడుతూ.. సాధారణంగా తాను ఏ సినిమాలో నటించినా.. ఆ పాత్రకు తనవంతుగా ఏం చేయగలనని ఆలోచిస్తానని చెప్పారు. అయితే సీతమ్మ పాత్ర విషయంలో మాత్రం అలా చేయలేదన్నారు. "నేను ఈ పాత్ర గురించి ఎక్కువగా ఆలోచించాలనుకోలేదు. సీతమ్మగా నటించడం వల్ల నేను ఎంత జ్ఞానాన్ని సొంతం చేసుకోగలననే విషయాన్ని మాత్రమే చూశా. నాకు తెలిసిన కొన్ని అంశాలను కూడా పక్కనపెట్టా. 'అమ్మా.. నాతో ఈ పాత్ర నువ్వే చేయించుకో' అని సీతమ్మను ప్రార్థించి సెట్స్‌లోకి అడుగుపెట్టా" అని వివరించారు. ఆమె మాటలను విన్న అమితాబ్ బచ్చన్.. చాలా బాగా చెప్పారంటూ ప్రశంసించారు.దర్శకుడు నితేశ్ తివారీ తెరకెక్కించిన 'రామాయణ' చిత్రంలో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయిపల్లవి సీతగా, యశ్ రావణుడిగా, రవి దూబే లక్ష్మణుడిగా కనిపించనున్నారు. హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్ నటిస్తున్నారు. ఈ ఇతిహాసాన్ని రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. తొలి భాగం 2026 నవంబరు 5న విడుదల కానుంది.

విడుదల వాయిదా వల్ల 'ఆదర్శ కుటుంబం' అందంగా మారింది: శ్రీనిధి శెట్టి



'ఆదర్శ కుటుంబం'లో కామెడీ ఎంత ఎంజాయ్ చేస్తారో, యాక్షన్ కూడా అదే స్థాయిలో అలరిస్తుందని అంటున్నారు కథానాయిక శ్రీనిధిశెట్టి. వెంకటేశ్‌తో కలిసి ఆమె నటించిన ఈ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు త్రివిక్రమ్ దర్శకత్వం వహించారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) నిర్మించారు. అక్టోబరు 30న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా శ్రీనిధి పంచుకున్న ఆసక్తికర విషయాలు..

ఇలాంటి పాత్రలు అరుదుగా వస్తాయి..

"త్రివిక్రమ్ దర్శకత్వంలో సినిమా చేయాలనే కోరిక ముందు నుంచి ఉంది. అలాంటిది ఆయన నుంచి పిలుపు రావడం సంతోషంగా అనిపించింది. ఆయన సినిమాలకు పూర్తి భిన్నంగా 'ఆదర్శ కుటుంబం' ఉంటుంది.

నవంబరు 12న విడుదల కానున్న మిస్టిరీయస్ ఇంట్రెస్టింగ్ ఇన్విస్టిగేషన్ థ్రిల్లర్ 'అ'



జన తెలంగాణ సినిమా

రాహుల్ విజయ్, అర్చన అయ్యర్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న 'అ' (ఊహ) ' సినిమాపై ఇప్పటికే మంచి బజ్ నెలకొంది. అడివి శేష్ విడుదల చేసిన సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌కు మంచి స్పందన రావడంతో పాటు. 'బ్లడీ హంగర్' పేరుతో విడుదల చేసిన ఈ చిత్రం గ్లింప్స్‌కు అనూహ్యమైన స్పందన వచ్చింది. ఇటీవల విడుదల చేసిన ఇదేనా ఇదేనా అనే లిరికల్ వీడియో సాంగ్ కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోన్న ఈ చిత్రాన్ని మొదట అక్టోబర్ 30న థియేట్రికల్ చేయాలనుకున్నారు. అయితే ఏ విషయంలోనూ కాంప్రమైజ్ కానీ ఈ చిత్ర మేకర్స్ చిత్రాన్ని నవంబరు 12న గ్రాండ్‌గా విడుదల చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా మేకర్స్ విడుదల తేది కోసం రిలీజ్ చేసిన కాన్సెప్ట్ వీడియో సోషల్ మీడియాలో హాట్‌టాపిక్‌గా మారింది.

డెబ్యూ ప్రొడక్షన్ హౌస్‌లు స్టార్ బాక్స్ స్టోరీస్, రిపుల్ స్టైడ్ స్టూడియోస్ బ్యానర్లపై రూపొందుతున్న ఈ మిస్టిరీయస్ ఇన్వెస్టిగేషన్ డ్రామా థ్రిల్లర్ ను కనకరావు తొనంగి, అభిషేక్ కె, ప్రముఖ ఎడిటర్ గ్యారీ దీన నిర్మిస్తున్నారు. సాయి బాలి దర్శకత్వం వహిస్తున్నారు. కాగా ఈ

దర్శకుడు సాయి బాలి మాట్లాడుతూ " అందరి సపోర్ట్‌తో బెస్ట్ అవుట్ పుట్ ఇచ్చానని నమ్ముతున్నాను , టైటిల్ చుట్టు ఉన్న అమ్మాయి.. అదృశ్యం.. అన్వేషణ, అనుమానం.. అసాంఫీకం... అమానుషం ఈ పదాల మధ్యే ఈ కథ మొత్తం ఉంది. రాహుల్ విజయ్‌ను ఓ సీన్సియర్ పోలీస్ ఆఫీసర్‌గా ఈ సినిమాలో కనిపిస్తాడు. ఇన్వెస్టిగేషన్ డ్రామాలో ఆయన కమాండింగ్ స్క్రీన్ ప్రెజెన్స్ ఉంటుంది. నవంబరు 12న విడుదల కానున్న ఈ చిత్రం ప్రేక్షకుల ఆదరణ పొందుతుందనే నమ్మకం ఉంది " అన్నారు.

నిర్మాతలు మాట్లాడుతూ " విభిన్నమైన కాన్సెప్ట్‌తో ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇచ్చే విధంగా రూపొందిన చిత్రమిది. రాహుల్ విజయ్ కెరీర్‌లో ఈ సినిమా మైల్ స్టోన్‌గా నిలుస్తుంది. ఈ సినిమా నవంబరు 12న ఫర్‌ఫెక్ట్ ప్లాన్‌తో విడుదల కాబోతుంది.' అ' మిస్టిరీయస్ ఇంట్రెస్టింగ్ ఇన్విస్టిగేషన్ థ్రిల్లర్‌గా మీ అందరికి థ్రిల్లను పంచబోతుంది " అన్నారు.

మోనిష్ భూపతి రాజు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, అభినవ్ వి. కునపరెడ్డి, గ్యారీ దీన ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మిస్టరీ, ఎమోషన్, ఉత్కంఠభరితమైన సన్నివేశాలతో కూడిన డార్క్ థ్రిల్లర్‌గా 'ఊహ' తెరకెక్కుతున్నట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది. అక్టోబర్ 30న థియేటర్లలోకి రానున్న ఈ సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచబోతుంది.

నటీనటులు: రాహుల్ విజయ్, అర్చన అయ్యర్, జాన్ విజయ్, సుధర్శన్, మిర్చి కిరణ్, బిత్తిరి సత్తి, దయానంద్ రెడ్డి.

సాంకేతిక బృందం:
దర్శకుడు: సాయి బాలి
నిర్మాతలు: కనకరావు తొనంగి, అభిషేక్, గ్యారీ దీన
బ్యానర్లు: స్టార్ బాక్స్ స్టోరీస్, రిపుల్ స్టైడ్ స్టూడియోస్
కో-ప్రొడ్యూసర్: అభినవ్ వి. కునపరెడ్డి
సంగీత దర్శకుడు: శ్రీచరణ్ పాకాల
డీఓపీ: మోనిష్ భూపతి రాజు
ఎడిటర్లు: అభినవ్ వి. కునపరెడ్డి, గ్యారీ దీన
డీఐ: సారథి స్టూడియోస్
వీఎఫ్ఎక్స్: జాయింట్ ఫ్యామిలీ ఫిల్మ్స్
పీఆర్వో: మదూరి మధు -- ధీరజ్ -ప్రసాద్
డిజిటల్ మీడియా: విష్ణు తేజ్ పుట్టా

చేతిలో చిల్లిగవ్వ లేకుండా ఐదు రోజులు గడిపితే జీవితమేంటో తెలుస్తుంది..



ప్రముఖ బాలీవుడ్ నటుడు మనోజ్ బాజ్‌పాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తన గతం, చిన్ననాటి కష్టాల గురించి పదే పదే మాట్లాడటంతో విసుగొచ్చిందని, ఆఖరికి తన బాల్యాన్ని తానే అసహ్యించుకుంటున్నానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ముంబయిలో జరిగిన 'ఇండియన్ ఫిల్మ్ ప్రాజెక్ట్ ఫెస్టివల్'లో పాల్గొన్న మనోజ్.. తన వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.సినిమాల ప్రమోషన్ల కోసం ఇప్పుడు చాలామంది పాడ్‌కాస్ట్‌లను ఎంచుకుంటున్నారు. అయితే తాను ఇకపై వాటిలో పాల్గొనానని మనోజ్ స్పష్టం చేశారు. "నా చిన్ననాటి విషయాలు చెప్పి చెప్పి విసిగిపోయాను. ఒకానొక దశలో నా బాల్యాన్ని నేనే అసహ్యించుకోవడం మొదలుపెట్టాను. నేనెందుకు పల్లెటూరిలో పుట్టాను? అనిపిస్తుంది. నా ప్రయాణాన్ని అందరూ స్ఫూర్తిదాయకం అంటున్నారు. కానీ అది నరకంతో సమానం. నేనేమీ ఎవరికీ జ్ఞానబోధ చేయట్లేదు. నేను కూడా దిల్లీలో పుట్టి ఉంటే బాగుండేది. అప్పుడు ముంబయికి చేరుకోవడం కాస్త సులువయ్యేది. కానీ, ఊర్లో పుట్టడం వల్ల ఎన్నో బస్సులు మారుతూ ముంబయికి చేరుకోవాల్సి వచ్చేది. చేతిలో చిల్లిగవ్వ లేకుండా ఐదు రోజులు గడిపితే జీవితమేంటో తెలుస్తుంది" అని మనోజ్ తన గతాన్ని గుర్తుచేసుకున్నారు.

మనోజ్ బాజ్‌పాయ్ ప్రధాన పాత్రలో, రితేష్ షా తెరకెక్కించిన చిత్రం 'గజబ్ రాత్' . ఇటీవల విడుదలైన ఈ సినిమా వివాదంపై కూడా ఆయన ఘాటుగా స్పందించారు. ఈ చిత్రానికి మొదట 'ఘూస్ ఖోర్ పండత్' అని పేరు పెట్టారు. అయితే దీనిపై అభ్యంతరాలు రావడం, ట్రోలర్లు ఏకంగా మనోజ్ కుటుంబ సభ్యుల ఫొటోలు పెట్టి అసభ్యకరంగా కామెంట్లు చేయడంపై ఆయన మండిపడ్డారు. "నేను నటుడిని కాబట్టి నన్ను ఎంతైనా విమర్శించండి. దాన్ని భరించే ధైర్యం నాకుంది. కానీ నా వాళ్లను లక్ష్యంగా చేసుకుంటే మాత్రం సహించను. నా కుటుంబాన్ని కాపాడుకోవాల్సిన పరిస్థితి వస్తే నేను ఎవరితోనైనా పోరాడుతాను" అని హెచ్చరించారు. వివాదం ముదరడంతో మేకర్స్ ఈ సినిమా పేరును 'గజబ్ రాత్'గా మార్చారు. ఈ చిత్రంలో నుష్రత్ భరుచ్చా, సాకిబ్ సలీమ్, అక్షయ్ ఒబెరాయ్, దివ్య దత్తా, కీకు శారదా, శ్రద్ధా దాస్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ క్రైమ్ థ్రిల్లర్ చిత్రం ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది.

12 ఏళ్ల తర్వాత తమిళ సినిమా... చాలా సంతోషంగా ఉంది: నజ్రియా నజీమ్



మలయాళ నటి నజ్రియా నజీమ్ 12 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత తమిళ చిత్ర పరిశ్రమలోకి రీఎంట్రీ ఇస్తున్నారు. కోలీవుడ్ స్టార్ హీరో సూర్య ప్రధాన పాత్రలో నటిస్తున్న 'సీన్' సినిమాతో ఆమె మళ్లీ తమిళ ప్రేక్షకుల ముందుకు రానున్నారు. మలయాళ హిట్ డైరెక్టర్ జీతూ మాధవన్ ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను తెరకెక్కిస్తున్నారు. తాజాగా దుబాయ్‌లోని ఓ మాల్‌లో జరిగిన ఈ సినిమా ప్రమోషనల్ ఈవెంట్‌లో నజ్రియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "12 ఏళ్ల తర్వాత నేను మళ్లీ తమిళ సినిమాలో నటిస్తున్నాను. నాపై నమ్మకం ఉంచి ఇంత మంచి పాత్ర ఇచ్చినందుకు జీతూ మాధవన్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు. నా కెరీర్‌లోనే ఇదొక అద్భుతమైన ప్రయాణం" అని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ వేదికపై సూర్యపై నజ్రియా ప్రశంసలు కురిపించారు. "మేము చిన్నప్పటినుంచి సూర్య సర్ సినిమాలు చూస్తూ పెరిగాం. సినిమాలను ఇంత సీరియస్‌గా తీసుకుని, మంచి కథలను ఎంచుకోవడానికి ఆయనే మాకు స్ఫూర్తి. సెట్‌లో ఆయనతో కలిసి పనిచేయడం చాలా సరదాగా సాగింది. సూర్య ఎంతో అద్భుతమైన వ్యక్తి" అని ఆమె కొనియాడారు. ఇక, సూర్య, జీతూ మాధవన్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రంలో యువ నటుడు నస్లెన్ కీలక పాత్ర పోషిస్తుండగా.. సుషిన్ శ్యామ్ సంగీతం అందిస్తున్నారు. 2డీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై జ్యోతిక, సూర్య స్వయంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. దీపావళి కానుకగా నవంబర్ 6న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది

డిసెంబరులో పాకెట్ నావెల్



విభిన్నమైన కథల్ని ఎంచుకుంటూ ప్రేక్షకుల్ని అలరించే ప్రయత్నం చేస్తున్నారు కథానాయిక మాళవిక మోహనన్. ఇప్పటికే ఈ ఏడాది 'రాజాసాబ్', 'సర్దార్ 2' లాంటి చిత్రాలతో తెరపై మెరిసిన ఈమె.. ఇప్పుడు ముచ్చటగా మూడో చిత్రంతో అకట్టుకోవడానికి సన్నద్ధమవుతున్నారు. మాళవిక, విలక్షణ నటుడు విజయ్ సేతుపతి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'పాకెట్ నావెల్'. త్యాగరాజన్ కుమార రాజా దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా చిత్రీకరణను పూర్తి చేసుకున్నట్లు చిత్రబృందం వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు దీన్ని డిసెంబరులో తెరపైకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. త్వరలోనే ఈ సినిమాకి సంబంధించిన కథాంశంతో పాటు విడుదల తేదీపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలున్నాయని తమిళ చిత్ర వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. ఈ చిత్రంలో రాజ్ బి.శెట్టి కీలక పాత్రలో కనిపించనున్నారు.

అసిన్ కుమార్తెకు ఏడేళ్లకే 12 భాషలు!



ఒకప్పుడు దక్షిణాదితో పాటు బాలీవుడ్‌లోనూ ఓ వెలుగు వెలిగారు అసిన్ . మైక్రోమ్యాక్స్ సహ వ్యవస్థాపకుడు రాహుల్ శర్మను వివాహం చేసుకున్న తరువాత సినిమాలకు దూరమయ్యారు. అప్పటి నుంచి ఆమె పూర్తిగా కుటుంబ జీవితానికే అంకితమయ్యారు. వారికి అరిన్ అనే ఏడేళ్ల కుమార్తె ఉంది. ఓ ఇంటర్వ్యూలో రాహుల్ శర్మ అసిన్‌తో పాటు తమ కుమార్తె గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "అసిన్‌ను వివాహం చేసుకోవడమనేది నా జీవితంలో జరిగిన ఓ అద్భుత విషయం.నా కలలు, లక్ష్యాలను బాగా అర్థం చేసుకోవడంతో పాటు, నన్ను గట్టిగా విశ్వసిస్తుంది. ఆమె లాంటి వ్యక్తులు పక్కన ఉంటే, మన జీవితం చాలా సాఫీగా ఉంటుంది. జీవిత భాగస్వామి అంటే మనల్ని వెన్ను తట్టి ప్రోత్సహించాలి తప్ప, వెనక్కి లాగకూడదు. ఆమె నాకు అందిస్తున్న సహకారాన్ని మాటల్లో చెప్పలేను" అని ప్రశంసలు కురిపించారు.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775